# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 144 | శుక్రవారం 23-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




## సిక్కోలు మేజర్‌కు అపూర్వ గౌరవం




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అవార్డు అందుకుంటున్న మేజర్ రామ్‌గోపాలనాయుడు

కీర్తిచక్ర అవార్డుకు రామ్‌గోపాలనాయుడు ఎంపిక

రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం

## ఢిల్లీ పయనమైన సీఎం చంద్రబాబు...

## కేంద్ర మంత్రులతో వరుస భేటీలు



ఢిల్లీకి బయలుదేరిన సీఎం చంద్రబాబు

ఇవాళ రాత్రి 9 గంటలకు అమిత్ షాతో భేటీ

రేపు పలువురు కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు

రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు

ఎల్లుండి నీతి ఆయోగ్ భేటీలో పాల్గొననున్న సీఎం

24న రాత్రి కుప్పం పయనం



## అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్

జగన్‌పై టీడీపీ ఫైర్.. అప్పుల నుంచి మద్యం వరకు అన్నీ అసత్యాలే

2019లో టీడీపీ దిగిపోయేనాటికి రాష్ట్రం అప్పులు రూ.3.75 లక్షల కోట్లు

2024లో వైసీపీ వెళ్లిపోయేనాటికి రూ.9.74 లక్షల కోట్లు

రాష్ట్రాన్ని ఆయన మద్యం మాఫియాకు అప్పగించారు

మాజీ ముఖ్యమంత్రి జగన్ సత్యహరిశ్చంద్రుడికి తమ్ముడిలా మాట్లాడుతున్నారని, నీతి నిజాయితీ అంటూ ప్రజలను మోసం చేయడంలో ఆయన పీహెచ్‌డీ చేశారని టీడీపీ విరుచుకుపడింది. గురువారం జగన్ నిర్వహించిన రెండున్నర గంటల సుదీర్ఘ మీడియా సమావేశంలో అబద్ధాలు, అసత్యాలు తప్ప ఒక్క నిజం కూడా లేదని మండిపడింది. ఆయన ఆరోపణలను గణాంకాలతో తిప్పికొట్టింది.

**అప్పులు.. అబద్ధాలు**

2019 మార్చి 31న టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రం అప్పులు రూ.3.75 లక్షల కోట్లు మాత్రమే. 2024 జూన్ 12న





# బై..బై వైసీపీ

జిల్లాలో వైసీపీ దుకాణం క్రమేపీ ఖాళీ అవుతోంది. ఉండి, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖాళీ అయింది. ఉండి నియోజకవర్గంలో ప్రధాన కేడర్ అంతా పార్టీని వీడింది. ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లతో సహా కీలక నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. మరింత మంది డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?ంరాజును కలసి పార్టీలో చేరే ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ కేడర్ ఉండి నియోజకవర్గంలో పటిష్టంగా ఉంది.

-మిగతా 2లో

నాయకర్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు

పార్టీని వీడుతున్న కీలక నేతలు.. కార్యకర్తలు

ఉండి, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో పార్టీ ఖాళీ

భీమవరం నియోజకర్గంలో నాయకత్వం లేదు

జిల్లాలో ముఖ్యనేతలు, కార్యకర్తల వలస

టీడీపీ, జనసేన పార్టీలకు క్యూ కట్టిన కేడర్

ఆచితూచి వ్యవహరిస్తున్న టీడీపీ

## ఆరేళ్లుగా ఎదురుచూపు

Agri Gold

అగ్రిగోల్డ్ ఖాతాదారులకు చెల్లింపులు ఎప్పుడో?

జిల్లాలో 1.50 లక్షల మంది ఖాతాదారులు

ప్రభుత్వంపైనే ఆశలు

అగ్రిగోల్డ్ ఖాతాదారులు చెల్లింపులపై ఆశలు పెట్టుకున్నారు. తాము చెల్లించిన నగదు కోసం గత ఆరేళ్లుగా కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల మంది అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్లు ఉన్నారు. 2019 ఎన్నికలకు ముందే అగ్రిగోల్డ్ సంస్థ బోర్డు తిప్పేసిన విషయం తెలిసిందే. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ అగ్రిగోల్డ్ బోర్డు తిప్పేయడం వెనుక అప్పటి టీడీపీ ప్రభుత్వం హస్తం ఉందని ఆరోపణలు చేశారు. తాము అధికారంలోకి వస్తే బాధితులకు చెల్లింపులు చేపడ్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు. దీంతో ఖాతాదారులు, ఏజెంట్లు ఆందోళనలు చేశారు. దీనికి స్పందనగా మొక్కుబడి చర్యలకు దిగింది. 2019, 2021లలో రెండు విడతల్లో రూ.10 వేలు, రూ.20 వేలలోపు బాండ్లు ఉన్న వారికి చెల్లింపులు చేశారు. ఈ విధంగా 1,20,225 మందికి రూ.102.83 కోట్లు అందించినట్లు అధికారులు

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి...

పలాసలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తూనికలు కొలతలు ఇన్స్పెక్టర్..

శ్రీకాకుళం చీఫ్ బ్యూరో

మే 22 పల్లె వెలుగు





# అభివృద్ధే అజెండాగా..

ఎండలమల్లన్న కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. రావివలస గ్రామాన్ని అభివ ృద్ధి చేసేలా డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చర్యలు చేపట్టారు. ప్రజలతో మమేకమై.. వారి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు వీడియో కానారేన్స్ ద్వారా 'మన ఊరి కోసం మాటామంతీ' అనే స్క్రీన్ గ్రీవెన్స్ కార్యక్రమానికి సిక్కోలు నుంచే శ్రీకారం చుట్టారు. గురువారం టెక్కలి మండలం రావివలస గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించారు. టెక్కలిలోని భవానీ థియేటర్ వేదికగా రావివలస గ్రామస్థులతో మాట్లాడి.. వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. తక్షణమే పరిష్కరించేలా ఆదేశాలు జారీచేశారు. అలాగే ప్రజల అభ్యర్థన మేరకు రావివలసలో వివిధ అభివ ృద్ధి పనులకుగానూ సుమారు రూ.15కోట్లు మంజూరు చేయించారు. దీంతో రావివలస గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

టెక్కలిలో 'మన ఊరు.. మాటామంతీ'

రావివలస గ్రామస్థులతో డిప్యూటీ సీఎం ముఖాముఖి

సమస్యలను తెలుసుకుంటూ..

పరిష్కారం చూపేలా చర్యలు

రూ.15కోట్ల నిధులు మంజూరుకు ఆదేశాలు

-మిగతా 2లో

# అభివృద్ధే అజెండాగా..

-మొదటి పేజీ తరువాయి

**గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి** ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 'గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. రావివలసలో ఎండలమల్లికార్జున స్వామి ఆలయానికి టూరిజం, దేవదాయశాఖ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేద్దాం. గ్రామంలో గ్రంథాలయం, రోడ్లు, కాలువలు, క్రీడామైదానాలు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేద్దాం. ఉన్నతస్థాయిలో ఉన్న స్థానికులు ఊరిని మర్చిపోకూడదు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలి. ఆడపిల్లలకు రక్షణ కవచంలా నిలవాలి. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి' అని తెలిపారు. పాఠశాల ప్రాంగణాల్లో ఆకతాయిలతో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కణితి కిరణ్‌కుమార్, పార్టీ శ్రేణులకు సూచించారు. ఎండల మల్లికార్జునస్వామిని తాను త్వరలో దర్శించుకుంటానని తెలిపారు.

**వైసీపీ పాలనలో కుంటుపడిన అభివృద్ధి** మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. స్థానిక సంస్థల నిధులు ఇతర రంగాలకు మళ్లించారు. రాజ్యాంగ అధికారాన్ని తుంగలోకి తొక్కారు. స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు, అధికారాల కోసం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి అభినందనీయం. గిరిజన గూడేల నుంచి రహదారులు లేక డోలీతో ఆసుపత్రులకు వెళ్లే దుస్థితి. ఇది గుర్తించి అవసరమైన తారురోడ్లు వేశారు. ఇప్పటికే పల్లెపండుగ ద్వారా గ్రామాల అభివృద్ధి ప్రారంభించాం. రావివలసను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సి ఉంది. రూ.1,200కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం. ప్రకృతి వ్యవసాయాన్ని రెట్టింపు చేస్తామ'ని తెలిపారు.మాజీ జడ్పీటీసీ ఎల్.ఎల్.నాయుడు మాట్లాడుతూ.. 'రావివలసలో ఎండలమల్లికార్జునస్వామి ఆలయానికి వెళ్లే మార్గాన్ని విస్తరించాలి. గ్రామంలో ఇంటర్నల్ డ్రైనేజ్ సదుపాయం కల్పించాలి. అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. శ్మశానవాటికకు రోడ్డు, సీత పుష్కరిణికి మెట్లు సదుపాయం కల్పించాలి' అని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందిస్తూ.. 'సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేద్దాం. డ్రైనేజ్ నిర్మాణాల్లో చాలాచోట్ల లోపాలు ఉన్నాయి. ఆ సమస్యల పరిష్కారానికి టౌన్ అండ్ కంట్రీప్లాన్ అధికారులు చర్యలు తీసుకోవాలి. కొన్నిచోట్ల డ్రైనేజ్ లోపల నుంచే పైపులైన్ వేస్తారు. అది సరికాదు. పీఎం జలజీవన్ మిషన్ ద్వారా ఆయా ప్రాంతాలకు కొంతమేరకు సదుపాయాలు కల్పిస్తాం. శ్మశానవాటికకు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాల'ని కలెక్టర్‌కు ఆదేశించారు. ఈ మేరకు ఎండలమల్లన్న ఆలయానికి వెళ్లే రహదారి విస్తరణకు రూ.3కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేస్తున్నామ'ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. రావివలసకు చెందిన నర్తు కృష?వేణి మాట్లాడుతూ.. 'మా గ్రామంలో 83 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. సమావేశాలు పెట్టుకునేందుకు సౌకర్యం లేదు. భవనం మంజూరు చేయాల'ని కోరారు. ఈ మేరకు రూ.10లక్షలు మంజూరు చేయనున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.దాసరి ఉషారాణి మాట్లాడుతూ.. పిల్లల చదువు కోసం బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పించి మాలాంటి ఎన్నో కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఓ అధికారిని మీ ఇంటికి పంపిస్తానని, వ్యక్తిగతంగా మీ అభిప్రాయాన్ని తెలుసుకుంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.జనసేన నాయకుడు అనపాన జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'రావివలసలో ఉన్న 50 రజక కుటుంబాల జీవనోపాధి కోసం ఒక్క చెరువు దోబీఘాట్ కేటాయించాలి. శ్మశానవాటికతోపాటు 23 చెరువుల ఆక్రమణలు గుర్తించాలి. పరిసరాల్లో ఉన్న గ్రానైట్ క్వారీల నుంచి వచ్చే రూ.5కోట్ల డీఎంఎఫ్ నిధులతో మా గ్రామాలు అభివృద్ధి చేయాల'ని కోరారు. దోబీఘాట్ కోసం రూ.20లక్షలు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. శ్మశానవాటిక, చెరువుల ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు డీఎంఎఫ్ నిధులు కేటాయిస్తామని కలెక్టర్ వెల్లడించారు. మాజీ సర్పంచ్ బడే జగదీష్ మాట్లాడుతూ.. 'రావివలసలో పెద్దచెరువు మరమ్మతులు చేయాలి. పంట కాలువల ఆక్రమణలు తొలగించాలి. సచివాలయాల పరిధిలో అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలి. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన జడ్పీ హైస్కూల్‌కు ప్రహరీ నిర్మించాల'ని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం స్పందిస్తూ.. 'అధికారులు అందుబాటులో ఉండాల్సిందే. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్తా. ప్రహరీ నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు చేస్తున్నాను. ఆ ప్రాంగణంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మీతో పాటు కార్యదర్శి రవికుమార్ కూడా పర్యవేక్షించాలి. పంట కాలువల ఆక్రమణలు తొలగించాల'ని కలెక్టర్‌కు ఆదేశించారు. పెద్దచెరువుకు నరేగా కింద పూడికలు తొలగించి.. అవసరమైన మరమ్మతులు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఇప్పిలి జగదీష్ మాట్లాడుతూ.. 'నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా యువతకు అవకాశం కల్పించాలి. 2014-19 మధ్య పెండింగ్‌లో ఉన్న ఇళ్ల కాలనీ బిల్లులు మంజూరు చేయాలి. ఉపాధిహామీ పథకం రైతులకు అనుసంధానం చేయాలి. గొర్రెలు, మేకలకు సంబంధించి బీమా పరిహారం దక్కేలా చూడాల'ని కోరారు.

ఈ రెండు అంశాలను మంత్రి అచ్చెన్న చూసుకుంటారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉపాధి హామీ పథకం అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గొర్రెలు, మేకల పెంపకందారులను ఆదుకుంటామని తెలిపారు. కాగా.. 2014-19 మధ్యకాలంలో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ నుంచి ఈ గ్రామానికి 46యూనిట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. నిధులు మంజూరైతే లబ్ధిదారులకు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.మాజీ ఎంపీటీసీ నర్తు కృష? మాట్లాడుతూ.. 'ఎండలమల్లికార్జున స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా గుర్తించాలి. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాల'ని కోరారు. లైబ్రరీ మంజూరు చేస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. టూరిజం, దేవదాయశాఖతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తానన్నారు. బి.రోహిణి మాట్లాడుతూ.. చిన్న పరిశ్రమలకు ప్రోత్సహించాలని, బ్యాంకు రుణాలు అందజేయాలని కోరారు. బ్యాంకుల నుంచి రుణాలు అందజేయాలని ఎల్‌డీఎంకు డీప్యూటీ సీఎం ఆదేశించారు. అలాగే మూలపేట పోర్టు నిర్మాణానికి అవసరమైతే ఇక్కడ తయారైన సామగ్రిని వినియోగానికి పంపుతామని కలెక్టర్ తెలిపారు.

గొర్లె జగదీశ్వరి మాట్లాడుతూ.. మంచినీరు అందించే అదనపు ట్యాంకు కావాలని కోరారు. దీంతో ట్యాంకు నిర్వహణకు ఎంతకాలం పడుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. దీనిపై ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణరావు మాట్లాడుతూ.. 'ఇక్కడ ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలి ఉంది. అడిషినల్ ట్యాంక్ నిర్మాణానికి నాలుగైదు నెలల సమయం పడుతుంది. దీనికి రూ.62లక్షల నిధులు సమకూర్చాల'ని తెలిపారు. ఇది మీరు చేయకపోతే జర్నలిస్టుల నుంచి నేను మాటపడాల్సి వస్తుందని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు.

**విజయవంతంగా** అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో 'మన ఊరు.. మాటామంతీ' కార్యక్రమం విజయవంతమైంది. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గ్రామస్థులతో మమేకమై.. పలు అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేశారు.

# సిక్కోలు మేజర్‌కు అపూర్వ గౌరవం

సిక్కోలు మేజర్‌కు అపూర్వ గౌరవం దక్కింది. సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన ఆర్మీ మేజర్ మళ్ల రామ్‌గోపాలనాయుడుకు.. దేశ రక్షణ చరిత్రలోనే రెండో అత్యుత్తమ పురస్కారమైన 'కీర్తి చక్ర అవార్డు' లభించింది. గురువారం రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డును ప్రదానం చేశారు. 2023లో ఉగ్రవాదులతో విరోచితంగా చేసిన పోరాటాన్ని గుర్తిస్తూ.. ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. జమ్మూ కశ్మీర్‌లో రాష్ట్రీయ రైఫిల్స్ బెటాలియన్‌లో పనిచేస్తున్న రామ్‌గోపాలనాయుడు కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద మోహరించిన పెట్రోలింగ్ బృందానికి లీడర్‌గా వ్యవహరించారు. 2023 అక్టోబర్26న ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడ్డారని సమాచారం అందిన వెంటనే రామ్‌గోపాలనాయుడు రంగంలోకి దిగారు. జవాన్‌లకు మార్గనిర్దేశం చేస్తూ.. ఉగ్రవాదులను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఉగ్రవాదులు ఎదురు కాల్పులు చేయడంతో తన దళాలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించి పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో ఒక ఉగ్రవాదిని హతమర్చారు. దాడిని ధైర్యంగా ఎదుర్కొని తన సైనికులను కాపాడుకుంటూ.. ఉగ్రవాదులను మట్టుబెట్టడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన ధైర్యసాహసాలను మెచ్చి.. కీర్తి చక్ర పురస్కారానికి ఎంపిక చేశారు.

**రైతు కుటుంబంలో పుట్టి..** నగిరిపెంటకు చెందిన సన్నకారు రైతు మళ్ళ అప్పలనాయుడు, హేమమాలిని దంపతులకు 1995 జూన్16న రామ్‌గోపాలనాయుడు జన్మించారు. రామ్ గోపాలనాయుడుకు ఇద్దరు తమ్ముళ్లు లక్ష్మీనారాయణ, అజిత్ కుమార్‌తోపాటు భార్య ఐశ్వర్య, కుమార్తె ఐరా ఉన్నారు. విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్‌లో ఆరు నుంచి పదోతరగతి వరకు రామ్‌గోపాలనాయుడు చదివారు. 2012లో స్టాఫ్ సెలక్షన్ బోర్డు పరీక్ష రాసి పూణేలో నేషనల్ డిఫెన్స్ అకాడమీకి ఎంపికయ్యారు. అక్కడ మూడేళ్లు అభ్యసించి 2015-16లో డెహ్రాడూన్‌లో ఇండియన్ మిలట్రీ అకాడమీ క్యాడెట్‌గా చేరారు. అక్కడ శిక్షణ తీసుకున్న 900 మందిలో గోల్డ్‌మెడలిస్ట్‌గా నిలిచారు. ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. లెఫ్టలెంట్‌గా రెండేళ్లు పనిచేసి 2018లో కెప్టెన్‌గా పదోన్నతి సాధించారు. 2022లో మేజర్‌గా పదోన్నతి పొందారు. రైతు కుటుంబం నుంచి వచ్చి పిన్నవయస్సులో ఆర్మీలో మేజర్ స్థాయికి ఎదిగారు. దేశ రక్షణ వ్యవస్థలో రెండో అత్యున్నత పురస్కారమైన కీర్తిచక్ర అవార్డుకు ఎంపికైన తొలి తెలుగువాడిగా చరిత్రలో నిలిచారు. రాష్ట్రపతి చేతుల మీదుగా తన కుమారుడు కీర్తిచక్ర అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందని రామ్‌గోపాలనాయుడు తండ్రి అప్పలనాయుడు తెలిపారు. ఈ అవార్డు తమ కుటుంబంతోపాటు గ్రామ, జిల్లాప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు.

# ఢిల్లీ పయనమైన సీఎం చంద్రబాబు... కేంద్ర మంత్రులతో వరుస భేటీలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు హస్తిన బాట పట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో కొద్దిసేపటి క్రితమే ఆయన ఢిల్లీకి బయలుదేరారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై చర్చించనున్నారు. ఈ రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఢిల్లీకి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, రాత్రి 9 గంటలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు, ముఖ్యంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుపై కేంద్ర హోంమంత్రి నిర్వహించే సమీక్షలో కూడా చంద్రబాబు పాల్గొంటారని సమాచారం. రేపటి షెడ్యూల్ కూడా బిజీగా ఉండనుంది. ఉదయం 10 గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశమై, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రానికి అవసరమైన సహకారంపై చర్చిస్తారు. అనంతరం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో, మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో భేటీ అవుతారు. ఆ తర్వాత, మధ్యాహ్నం 1 గంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో, సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం కానున్నారు. ఈ సమావేశాలలో మౌలిక సదుపాయాలు, విద్యుత్తు, నీటి వనరుల నిర్వహణ వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు. రేపు రాత్రి 9 గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష?వ్‌తో కూడా చంద్రబాబు భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 24వ తేదీన (ఎల్లుండి) ముఖ్యమంత్రి చంద్రబాబు నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొంటారు. ఆ రోజు రాత్రికి ఢిల్లీ నుంచి బయలుదేరి, నేరుగా బెంగళూరు చేరుకుంటారు. బెంగళూరు నుంచి కుప్పం వెళ్లి, ఆ రోజు రాత్రి అక్కడే బస చేస్తారు. మరుసటి రోజు, అనగా 25వ తేదీన ఆయన అమరావతికి తిరిగి వచ్చే అవకాశాలున్నాయి.

# ఆరేళ్లుగా ఎదురుచూపు!

-మొదటి పేజీ తరువాయి

చెబుతున్నారు. వడ్డీ కాకుండా అసలు చెల్లించారు.

వీరిలోనూ చాలామందికి నగదు అందలేదు. దీంతో అప్పట్లో మళ్లీ ఆందోళనలు కొనసాగాయి. రూ.20 వేలకు మించి రూ.లక్షలోపు డిపాజిట్ చేసిన వారికి రూ.10 వేలు అందించినట్టు అధికారులు చెబుతున్నారు. రెండుకు మించి బాండ్లు ఉన్నవారిని అసలు పరిగణనలోకి తీసుకోలేదు. డిపాజిట్లు కట్టి మోసపోయిన పదుల సంఖ్యలో బాధితులు చనిపోయారు. కొందరు బలవన్మరణాలకు పాల్పడ్డారు. మన్యం జిల్లాతో పోల్చుకుంటే రూ.20 వేల నుంచి రూ.లక్ష కట్టిన డిపాజిటుదార్లు విజయనగరం జిల్లాలో చాలా ఎక్కువ. సీఐడీ ఆధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను విక్రయించి అందిస్తామని జగన్ ప్రకటించారు కానీ అది ప్రకటనగానే మిగిలిపోయింది.

**వీధినపడ్డాం** కుటుంబ అవసరాల కోసం అగ్రిగోల్డ్‌లో డిపాజిట్ చేశాను. కానీ మా ఆశలను సంస్థ చిదిమేసింది. ఉన్నఫలంగా బోర్డు తిప్పేసింది. అధికారంలోకి వస్తే డిపాజిట్లు చెల్లిస్తామని జగన్ హామీ ఇచ్చారు. కానీ నిలబెట్టుకోలేకపోయారు. నా కుటుంబం వీధిన పడింది.

**- ఆర్పిపల్లి సింహాచలం, అగ్రిగోల్డ్ బాధితుడు, రాజాం**

హామీ అమలు కాలేదు పిల్లల భవిష్యత్ కోసమని కష్టమంతా అగ్రిగోల్డ్‌లో పెట్టాం. కానీ ఆ సంస్థ మూతపడింది. ఆదుకుంటామని చెప్పిన నాటి సీఎం జగన్ హామీలకే పరిమితమయ్యారు. రూ.20 వేలలోపు చెల్లింపులు చేసినా మాకు పైసా దక్కలేదు. అసలు చెల్లిస్తారా? లేదా? అన్న సందేహంలో ఉన్నాం. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారం బయటకు రావడంతో ఆశలు చిగురిస్తున్నాం

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి...

పలాసలో తూనికలు కొలతలు శాఖ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.శ్రీకాకుళం ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు.ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ శ్రీధర్ 14 మండలాలకు చెందిన పలువురు వ్యాపారుల నుంచి రూ. 1.78 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు..బి

ఈ ఘటనపై కేసు నమోదు చేసి శుక్రవారం ఏసీబీ కోర్టులో శ్రీధర్ ను ప్రవేశ పెడుతున్నట్లు డి.ఎస్.పి మీడియాతో తెలిపారు.

# బై..బై.. వైసీపీ

-మొదటి పేజీ తరువాయి

ఒకవైపు రఘురామకృష్ణంరాజు, మరోవైపు జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు పార్టీని పటిష్టం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వంలో కీలకపాత్ర పోషి స్తున్నారు. ఇవన్నీ వైసీపీని ఉండి నియోజకవర్గంలో చావు దెబ్బ తీశాయి. భీమవరంలో మాజీ ఎమ్మెల్యే గ్రంది శ్రీనివాస్ రాజీనామా చేయడంతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించేవారు లేరు. గ్రంధి అనుచరవర్గం వైసీపీకి దూరంగా ఉంటోంది. ఇప్పటి దాకా వేరొకరికి బాధ్యతలు అప్పగించలేని దుస్థితిలో అధినాయకత్వం ఉంది. తెలుగుదేశం కూటమికి ప్రత్యామ్నా యంగా బలమైన నాయకుడు వైసీపీకి దొరకడం లేదు. దాంతో భీమవరం నియోజకవర్గంపై వైసీపీ అధిష'నం చేతులెత్తేసి నట్టు కనపడుతోంది. జగన్‌మోహన్ రెడ్డికి విశ్వాసపాత్రునిగా ఉన్న భీమవరం కీలక నాయకులకు అధిష'నం నుంచి ఎటు వంటి సంకేతాలు రావడం లేదు. భీమవరం నియోజకవర్గంలో వైసీపీని ఇది మరింత బలహీనపరిచింది. కేడర్ కూడా పార్టీకి దూరంగా ఉంటుంది. స్థానిక నాయకత్వం లేకపోవడంతో వైసీపీ శ్రేణులు కినుకవహించాయి. గ్రంధి రాజీనామాతోనే భీమవరంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బతగిలింది.

**తాడేపల్లిగూడెంలో ఝలక్** తాడేపల్లిగూడెం అర్బన్: నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవుతోంది. నాలుగు రోజుల క్రితమే పెంటపాడు మండలంలో పది మంది ఎంపీటీసీ సభ్యులు పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. మండలంలో రాజకీయ సమీకరణలు మార్చేందుకు జనసేన పావులు కదుపుతోంది. తెలుగేశం పార్టీతోనూ గ్రామస్థాయి ముఖ్య నాయకులు టచ్‌లో ఉన్నారు. తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం ఆచితూచి అడుగులు వేస్తోం ది. ఇక్కడ తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దాంతో వైసీపీ నుంచి చేరేందుకు ఆసక్తి చూపుతున్నా అధిష'నం దృష్టిలో పెట్టి ఆహ్వానించే ప్రయత్నం చేస్తోంది. వైసీపీ కేడర్ ఆ పార్టీ నాయకత్వంపై గుర్రుగా ఉన్నారు. అధికారంలో ఉన్న ప్పుడు తమను పట్టించుకోలేదని కొందరు, ఒక్క నాయకుడే తన స్వార్థం చూసుకున్నారని ఇంకొందరు దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి,

మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ నాయకత్వంలో పనిచేయలేమంటూ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షుడు బాహాటంగా చెప్పారు. తెలుగుదేశం కూటమి నాయకులను కలసి వైసీపీ కేడర్ తమ గోడును వెళ్లబోసుకునే పరిస్థితులు తాడేపల్లిగూడెం నియోకవర్గంలో నిత్య కృత్యమైపో యాయి. వైసీపీకి అత్యంత విధేయమైన కేడర్ కూడా పార్టీకి దూరమైపోయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క కార్యకర్త కూడా తెలుగుదేశం, జనసేన నుంచి పార్టీని వీడలేదు. వైసీపీలో చేరలేదు. కానీ తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ నుంచి కూటమిలోకి వలసలు పెరిగిపో యాయి. ఇలా జిల్లాలో వైసీపీకి గట్టి దెబ్బ త గులుతోంది.

# బాల్యవివాహాలను నిర్మూలించాలి: అనంత జిల్లా కలెక్టర్ వినోదకుమార్



**అనంతపురం మే 22 నంది పల్లె వెలుగు** అనంతపురం జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించాలని కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లో డిస్ట్రిక్ లెవెల్ కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్, ప్రివెన్షన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజెస్ పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ వివాహాల సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని ఐ సీ డి టీ కి సూచించారు.

# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్

-మొదటి పేజీ తరువాయి

జగన్ దిగిపోయే నాటికి రూ.9.74 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ వాస్తవాన్ని దాచి కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ ధ్వజమెత్తింది.2023-24లో కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా రూ.31,838.14 కోట్లు ఉండగా 2024-25లో రూ.36,869.53 కోట్లకు పెరిగింది. ఈ నిజాన్ని దాచిపెట్టి జగన్ అబద్ధాలు చెబుతున్నారని టీడీపీ విమర్శించింది.

**ఉర్సాపై కక్షసాధింపు** రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేయడమే జగన్ లక్ష్యమని, అందులో భాగంగానే పరిశ్రమలపై అసత్యప్రచారాలు చేస్తున్నారని టీడీపీ దుయ్యబట్టింది. 'గత నెల 15న ఉర్సా క్లస్టర్స్‌కు భూకేటాయింపునకు కొన్ని నిబంధనలతో కేబినెట్ ఆమోదం తెలిపిందనే విషయం తెలిసి కూడా జగన్ విషం చిమ్ముతున్నారు. మధురవాడ ఐటీ హిల్స్‌లో ఎకరం రూ.కోటి చొప్పున 3.5 ఎకరాలు, కాపులుప్పాడులో ఎకరం రూ.50 లక్షల చొప్పున 56.5 ఎకరాలను ఉర్సాకు ప్రభుత్వం కేటాయించింది. ఈ వాస్తవాలన్నీ తెలిసి కూడా కేవలం ప్రజలను తప్పుదారి పట్టించేందుకే జగన్ ఉర్సాకు ఎకరా 99 పైసలకే కేటాయించినట్లు అసత్య ప్రచారం చేస్తూ తప్పుడు రాతలు రాయిస్తున్నారు. మాట్లాడితే ఊరుపేరు లేని కంపెనీ అంటూ ఉర్సాపై ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ఉర్సా సంస్థ నెట్ వర్త్ 2.5 బిలియన్ డాలర్లు. ఈ సంస్థ ప్రమోటర్ల నెట్‌వర్తే రూ.3,700 కోట్లు. అవగాహన, అర్థం లేని మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని జగన్ ప్రయత్నిస్తున్నారు' అని విమర్శించింది. సెకీ నుంచి విద్యుత్ కొనుగోలు విషయంలోనూ జగన్ అడ్డగోలుగా అబద్ధాలు చెప్పారని ఆక్షేపించింది. 'తాడేపల్లి ప్యాలెసలో చీకటి ఒప్పందాలు చేసుకుని ఒక్క రోజులోనే కేబినెట్‌లో ఆమోదింపజేసుకుని.. ముడుపులు దండుకుని సిగ్గు లేకుండా యూనిట్ రూ.2.49కే కొన్నామని గొప్పలు చెప్పుకొంటున్నారు. వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడానికి ముందే గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాలు సోలార్ పవర్‌ను యూనిట్ రూ.1.99కే కొన్న విషయం జగన్ ఎందుకు చెప్పలేదు' అని పేర్కొంది.

**మద్యం మాఫియా గుట్టు రట్టు** దశలవారీగా మద్యపాన నిషేధమంటూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. దశలవారీగా అవినీతికి తెరదీశారు. మొత్తం రూ.3,200 కోట్లు దోపిడీ చేసినట్లు సిట్, ఈడీ దర్యాప్తులో తేలిందని టీడీపీ గుర్తుచేసింది. 'మద్యం తయారీ కంపెనీల నుంచి నెలకు రూ.50-60 కోట్ల ముడుపులను అప్పటి ప్రభుత్వ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి వసూలు చేసి షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు తరలించారు. దోచుకున్న సొమ్ములో రూ.400 కోట్లు బంగారం రూపంలో ముడుపు తీసుకున్నారని సిట్ తేల్చింది. మాన్షన్ హౌస్ బ్రాందీని సరఫరా చేసే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ నుంచి కేస్‌కు రూ.20 చొప్పున రూ.280 కోట్లు ముడుపులు తీసుకున్నారు. దానిలో సుమారు రూ.196 కోట్లు బంగారం రూపంలో దోచుకున్నారు' అని పేర్కొంది.

మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం: నారాయణ

'గత సీఎం జగన్ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను అథోగతి పాల్జేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు. వాటికి మేం వడ్డీలుగా కడుతున్నాం' అని రాష్ట్ర మంత్రి నారాయణ చెప్పారు. గురువారం కాకినాడ జిల్లా మినీ మహానాడులో ఆయన మాట్లాడుతూ.. త్వరలో కాకినాడ, రాజమహేంద్రవరం, నెల్లూరుల్లో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.



# ప్రారంభమైన మహాభారత యజ్ఞం

మల్లూరులో 12వ పంచమ వేద మహాభారత యజ్ఞం గురువారం ప్రారంభమైంది. మల్లూరులో 12 సంవత్సరాలుగా మహాభారత యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భాగవతారిణి ఎనకే సీతాలక్ష్మి మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 వరకు 15 రోజులు హరికథ గానం, రాత్రి సమయంలో మహాభారత నాటకం కథలు చెబుతారని నిర్వాహకులు తెలిపారు.



# పావురం సమయస్ఫూర్తి

## -పాముపై పగ తీర్చుకొన్న వైనం

మంత్రాలయం మే22 (పల్లె వెలుగు ప్రతినిధి) ఒకఅడవిలో ఒకచెట్టు మీద ఓపావురాల జంటగూడు కట్టుకుని సంతోషంగా జీవిస్తోంది. ఆరెండూ అన్యోన్యంగా ఉండడం ఆచెట్టుకింద పుట్టలో ఉంటున్న నాగు పాముకు అది నచ్చలేదు. దాని కళ్ల ముందు ఎవరైనా సుఖంగా ఉంటే ఓర్వలేదు. ఆ పావురాల జంటను ఎలాగైనా బాధ పెట్టాలని సమయం కోసం చూస్తోంది. ఒక రాత్రి వేళ పావురాలు హాయిగా గూట్లో నిద్రపోతుండగా మెల్లగా చెట్టు పైకి ఎక్కింది పాము. గాఢ నిద్రలో ఉన్న మగ పావురాన్ని అమాంతం నోటకరుచుకుంది. వెంటనే అది అరవసాగింది. ఆ అలజడికి మెలకువ వచ్చిన ఆడ పావురం ఉలిక్కిపడి, కళ్లుతెరిచింది. కానీ ఆచీకట్లో అక్కడ ఏం జరుగుతుందో దానికి తెలియలేదు. ఏం చేయాలో తోచక ఆ చీకటిలో అరుచుకుంటూ దూరంగా ఎగిరిపోయింది. పగబట్టిన పావురం మగపావురాన్ని మింగిన పాము ఏమీ తెలియనట్లు కిందకు దిగి పుట్టలో చేరింది. మర్నాడు ఆడ పావురం పుట్టెడు దుఃఖంతో ఆచెట్టు దగ్గరికి వచ్చింది. గూడు దగ్గరే ఎగురుతూ భోరున ఏడ్చింది. పుట్టలో నుంచి తల బయట పెట్టిన నాగుపాము 'ఏంటీ ఏం జరిగింది? రాత్రి మీగూట్లో ఏదో సందడి వినిపించింది. అన్నట్టూ మీఆయన ఎక్కడా? అని పలకరించింది ఏమీ తెలియ నట్లుగా ఏమోనాకుతెలియడం లేదు. గూటిలో మా ఆయన జాడ కనిపించడం లేదు. అంతా రక్తపు మరకలే అంది పావురం ఏడుస్తూ రోజులసలే బాగా లేవమ్మా జాగ్రత్తగా ఉండండి. అని నిట్టూరుస్తూ పాము పుట్టలోదూరిపోయింది. ఆమాటలు విన్న పావురానికి పాము మీద అనుమానం వచ్చింది. దానికి ఓఉపాయం తట్టింది. వెంటనే దూరంగా ఉన్న తోటకు వెళ్లి అక్కడున్న తన మిత్రులు అందరితో తన పథకం చెప్పింది. పక్షులన్నీ సరే అన్నాయి. ఆమేరకు పాము పుట్టకు ఎదురుగా ఉన్న చెట్టు మీద ఒక గోరింక కూర్చుని పాము మీద నిఘా పెట్టింది. పాము ఆహారం కోసం బయటికి వెళ్లినప్పుడల్లా గోరింక అరిచి మిగిలిన పిట్టల్ని పిలిచేది. అవన్నీ అడవిలో ఎండిన ఆకుల్ని ముక్కున కరుచుకుని పుట్టలో పడేయడం మొదలుపెట్టాయి. సాయంత్రం పాము పుట్టకు చేరుకునేసరికి అన్నీ మాయం అయ్యేవి. అయితే పుట్టలో ఆకుల పక్క చూసి పాము మురిసి పోయింది. ఎంచక్కా చలికాలం లోనైతే ఇది మంచి పక్క మెత్తగా చాలా బాగుంది. ఇదీ మంచిదేలే. చలి పుట్టదు అనుకుని హాయిగాపడుకుంది. కానీ అదెలా వచ్చిందో కొంచెం కూడా ఆలోచించలేదు ఆపాము. అర్ధరాత్రి దాటాక



పావురంతో పాటు మరో మూడు పక్షులు పక్కన ఉన్న ఊరి నుంచి నిప్పు పుల్లలను నోట కరుచుకుని వచ్చి జాగ్రత్తగా పుట్టలో జారవిడిచాయి. ఎండిన ఆకుల మీద నిప్పు పుల్లలు పడిన కాసేపటికి పుట్టంతా పొగ కమ్ముకుంది. దాంతో పాముకు ఊపిరి ఆడలేదు. బయటకు పోయే దారి కనిపించలేదు. ఇంతలో ఆకులు భగ్గున అంటుకుని మంటలు లేచాయి. పాము వాటిల్లో చిక్కుకుని ప్రాణాలు విడిచింది. పావురం తన స్నేహితుల సాయంతో అలా శత్రువు మీద పగ తీర్చుకుంది.

# మంచి సావాసం మేలు

మంత్రాలయం మే22 (పల్లె వెలుగు ప్రతినిధి) ఒక రోజు సాయంత్రం చీకటి కావస్తుండగా ప్రయాణికులతో పూర్తిగా నిండి రద్దీగా ఉన్న ఒక బస్సు తన గమ్యస్థానానికి బయలుదేరింది. ఆబస్సు ఒక అడవి గుండా ఘాట్ రోడ్డుపై ప్రయాణిస్తుం డగాఅక స్మాత్తుగా వాతావరణం మారిపోయి భయంకరమైన ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం ప్రారంభం అయ్యింది. ప్రయాణికులు అందరు చూస్తుండగానే ఒక పిడుగు పాటు వల్ల బస్సుకు 50 అడుగుల దూరంలో ఒక చెట్టు పడిపోయింది. డ్రైవర్ చాకచక్యంతో బస్సును ఆపివేశాడు. ఆచెట్టు మరో ప్రక్కకు ఉన్న లోయ వైపు విరిగిపడడం వల్ల వీరి మార్గానికి అడ్డు రాలేదు. కొద్దిసేపటి తరువాత మళ్లీ బస్సు బయలుదేరింది. ప్రయాణికులలో భయం ప్రారంభమైంది. ప్రయాణికులు అందరు ఊపిరి బిగపట్టుకుని కూర్చున్నారు. ఆబస్సు రెండు కిలోమీటర్లు వెళ్లిందో లేదో మరో పిడుగు బస్సుకు 40 అడుగుల దూరంలోని చెట్టుకు కొట్టింది. డ్రైవర్ చాకచక్యంతో మళ్లి బస్సును ఆపివేశాడు. ఇలా మూడు సార్లు జరిగింది. మూడోసారి పిడుగు 30అడుగుల దగ్గరలో పడింది. ప్రయాణికులలో భయం తారాస్థాయికి చేరుకుంది. అరుపులు, ఏడుపులు ప్రారంభం అయ్యాయి. అప్పుడు అందులోంచి ఒకపెద్ద మనిషి లేచి ఇలా అన్నాడు. చూడండీ మనందరిలో ఈరోజు పిడుగు ద్వారా మరణం రాసిపెట్టి ఉన్న ఒక వ్యక్తి ఎవరో ఉన్నారు. అతని కర్మ మనకు చుట్టుకుని మనందరం కూడా అతనితో పాటు చావవలసి వస్తుంది. నేను చేప్పేది జాగ్రత్తగా వినండి. ఈబస్సులో నుంచి ఒక్కొక్క ప్రయాణికుడు క్రిందికి దిగి, అదిగో ఎదురుగా ఉన్న ఆచెట్టును ముట్టుకుని మళ్లి బస్సులోకి వచ్చి కూర్చోండి. మరణం రాసిపెట్టి ఉన్న వ్యక్తి ఆ చెట్టును ముట్టుకోగానే పిడుగుపాటు తగిలి మరణిస్తాడు. మిగిలిన వాళ్లం క్షేమంగా వెళ్లవచ్చు. ఒక్కరి కోసం అందరు చస్తారో అందరి కోసం ఒక్కరు చస్తారో ఆలోచించుకొండి. అన్నాడు. అప్పుడు ప్రయాణికులు అందరూ ఒక్కొక్కరుగా వెళ్లి ఆచెట్టును ముట్టుకుని రావడానికి మొదలుపెట్టారు. మొదట ఆ పెద్దమనిషే మనుసులో చాలా భయపడుతూనే వెళ్లి ఆచెట్టును ముట్టుకున్నాడు. ఏమీ జరగలేదు. అతడు ఊపిరి పీల్చుకుని క్షేమంగా వచ్చి బస్సులో కూర్చున్నాడు. అలా ఒక్కొక్కరు భయపడుతూనే వెళ్లి ఆచెట్టును ముట్టుకుని వచ్చి కూర్చోసాగారు. చివరికి ఒకే ఒక ప్రయాణికుడు మిగిలాడు. ఇక మరణించేది అతడే. అని అందరూ అనుకున్నారు. చాలా మంది అతని వైపు అసహ్యంతో కోపంతో చూడసాగారు. కొందరు జాలిపడుతూ చూడసాగారు. అతను కూడా భయపడుతూ బస్సు దిగి చెట్టును ముట్టు కోవడానికి నిరాకరించాడు. కానీ బస్సులోని ప్రయాణికులు అందరు నీవల్ల మేమందరం మరణించాలా. వీల్లేదంటూ బస్సు నుంచి బలవంతంగా క్రిందికి నెట్టారు. చేసేది లేక ఆ చివరి వ్యక్తి వెళ్లి చెట్టును ముట్టుకున్నాడు. వెంటనే పెద్ద మెరుపులతో పిడుగు వచ్చింది, తరువాత భయంకరమైన శబ్దం వచ్చింది. కాని పిడుగు వచ్చి పడింది ఆ చివరి వ్యక్తిపై కాదు. బస్సుపైన అవును. బస్సుపై పిడుగు పడి అందులోని ప్రయాణికులు అందరూ మరణించారు. నిజానికి ఈచివరి వ్యక్తి ఆబస్సులో ఉండడం వల్లనే ఇంత వరకు ఆబస్సుకు ప్రమాదం జరగలేదు. ఇతని పుణ్యఫలం, దీరౌయుస్సు మిగిలిన వారి అందరిని కాపాడింది. అందుకే మన పూర్వీకులు చెప్పేవారు. ఎల్లప్పుడూ మంచివారి తోనే సావాసం చేయమని. మంచి వారితో సావాసం చేయడం వల్ల వారి వారి చెడు కర్మ ఫలాల తీవ్రత తగ్గే అవకాశం ఉంటుంది.




# యుగపురుషుడు దివంగత ఎన్ టీ ఆర్





## అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు లక్ష్యం
## పార్టీకీ నష్టం కలిగేలా అంతర్గత విమర్శలు
## మానండని తనను విమర్శించే టీడీపీ ప్రజా ప్రతినిధులకు
## చురకలు అంటించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. మే 22 . పల్లె వెలుగు ):తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీదులో కొందరు తాకట్టుపెట్టాడన్ని జీరి?ంచుకోలేని దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి ఆరు నెలల్లోనే అధికారంలోకి వచ్చి అభివృద్ధి, సంక్షేమంతో పాటు తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన యుగపురుషుడని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అధ్యక్షతన జిల్లా టీడీపీ మినీ మహానాడు జరిగింది. నంద్యాల జిల్లా టీడీపీమినీ మహానాడుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్ లు హాజరుకాగా, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య, ఏడు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈ జిల్లా మినీ టీడీపీ మహానాడు లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ 1983 లో తెలుగుదేశం పార్టీనీ స్థాపించేందుకు ఆనాడు నందమూరి తారక రామారావు స్వయంగా చేతితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖులకు ఉత్తరాలు వ్రాచారని, ఆ సన్నాహక సమావేశంకు వచ్చిన ఆనాటి ప్రముఖుల ముందు క్రింద కూర్చోని తన గురుత్వాన్ని ఎన్ టీ ఆర్ చాటుకున్నారని గుర్తు చేశారు. ప్రపంచంలోనీ తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్ టీ ఆర్ కే దక్కుతుందన్నారు. టీడీపీ 43 ఏళ్ల సుధీర్గ ప్రయాణంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొందని, భారతదేశ రాజకీయాల్లో టీడీపీ క్రియా శీలక రాజకీయ పాత్ర పోసించిందన్నారు. అధికారపక్షం, ప్రతిపక్షంగా ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రజలకు సేవలంధించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు సాగుతుందని, విజనరీ నేత చంద్రబాబు వల్ల మరో 30 ఏళ్ళు టీడీపీ అధికారంలో ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాలో టీడీపీ ఐక్యతకు, బలోపేతంకు నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేద్దాం అన్నారు. పార్లమెంట్ పరిధిలో కొందరు ప్రజా ప్రతినిధులు ఎంపీ గా తనపై వ్యక్తి గతంగా విమర్శలు, ఆవాక్కులు చావాక్కులు మాట్లాడుతున్నారని, వాటిని నేను లెక్కచేయనని, నాపై విమర్శలు మాని టీడీపీ నిర్మాణం, ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించాలని జిల్లా మహానాడు వేదికగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చురకలు అంటించారు.

# న్యూ సమైక్య అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

బళ్లారి. మే 22 . పల్లె వెలుగు ):కర్ణాటక రాష్ట్రంలో బళ్లారి జిల్లాలో ని న్యూ సమాఖ్య వారి ఆత్మీయ సమ్మేళనం లో బళ్లారి జిల్లా న్యూ సమైక్య అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో పూరిశెట్టి శ్రీనివాసులు ని జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు మరియు గౌరవ అధ్యక్షులుగా వెంకట రెడ్డి ని జిల్లా కార్యదర్శిగా, హీరో మట్టు వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మీ లోకేష్, మహిళా అధ్యక్షులుగా వహీదా వేగం, ఈసీ మెంబర్స్ గా వసంత, లింగం రాజు, సాయి సౌమ్య, రోజా, రాఘవేంద్ర, ఫారుక్, పురుషోత్తం, లోకేష్, రికవరీ కమిటీ సెక్రటరీగా ఓబులేసు రిటైర్డ్ ఎస్సై, అదేవిధంగా గోపాల్ నీ కూడా ఎన్నుకోబడ్డారు. ప్రతి సంవత్సరమునకు ఒకసారి నూతన కమిటీ ఏర్పాటు చేసి ఎన్నుకోబడుతారు, అదేవిధంగా కొంతమందిని ఏకగ్రీవంగా కూడా ఎన్నుకోవడం జరుగుతుంది, వీరందరికీ ఆత్మీయంగా న్యూ సమాఖ్య తరఫున ఆర్థిక అభినందనలు తెలుపుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్య ఎన్నికల అధికారిగా ఆంధ్ర రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ గా అక్బర్ పాల్గొనగా మరియు రాష్ట్ర కమిటీ నాయకులు కామిశెట్టి రామచంద్రయ్య, సాయి ప్రసాదు, శ్రీమతి భవాని, సూరిబాబు, అదేవిధంగా సమైక్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి పట్టాభి రామయ్య ముఖ్య అతిథిగా వ్యవహరించడంతో, బళ్లారి న్యూ సమాఖ్య మాజీ నాయకులైన శ్రీనివాస్ వాసు, తో పాటు మరి కొంతమంది మీడియేటర్స్ కొత్తవారికి అభినందనలు తెలుపుతూ సమైక్య కోసం అందరూ ఐక్యతతో క్రమశిక్షణ పాలనతో పని చేయాలని కోరారు.





# జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించాలి

## ప్రతి రోజు యోగా కు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు . .మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. గురువారం కలెక్టరేట్ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్రతి రోజు యోగా కి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు... రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.. అందులో భాగంగా జూన్ 17 వ తేదీన కర్నూలు జిల్లాలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..అదే విధంగా జూన్ 8వ తేదీన కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్ లలోని 3 ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లతో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అదే విధంగా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించిందని, ఇందులో భాగంగా కొండారెడ్డి బురుజు దగ్గర, ఓర్వకల్లు రాక్ గార్డెన్, నగర్ వనం, మంత్రాలయం లలో మే 30, జూన్ 5, జూన్ 12, జూన్ 18వ తేదీలలో ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ ను, డిఎఫ్ఓ ను, ఓర్వకల్లు ఎంపిడిఓ లను ఆదేశించారు..దాదాపు 1000 మందితో ఈ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని, అందు కోసం సంబంధిత మండలాల ఎంపిడిఓ లతో కో ఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు.. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు డీఈఓ, డిఎస్డివో లు నిర్వహిస్తారన్నారు.. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ఉత్తమ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తాయన్నారు.. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు..యోగాకి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్నారు..స్వయం సహాయక సంఘాలు , విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, రైతులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.. రిజిస్ట్రేషన్ అయిన వారందరూ జూన్ 21 వ తేదీన యోగాలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు..ట్రైనింగ్ లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక ట్రైనర్ ఉండాలన్నారు. 500 వరకు గ్రామాలు ఉన్నాయని



500 మంది ట్రైనర్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మే 24, 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకి జిల్లాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. మే 27 నుండి 31 వరకు మండల స్థాయిలో ట్రైనర్లకు శిక్షణ మే జరుగుతుందన్నారు.. గ్రామ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జూన్ 3 వ తేది నుండి 18 వ తేది 3 ఫేజ్ లలో జరుగుతాయన్నారు.. శిక్షణ కార్యక్రమాలను డిఈవో, డిఎస్డివోలు నిర్వహిస్తారన్నారు... మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపిడిఓ, మండల టీం లు నిర్వహిస్తారన్నారు... గ్రామ స్థాయిలో విలేజ్ టీం లు నిర్వహిస్తారన్నారు.. జూన్ 21వ తేది జాతీయ యోగ దినోత్సవం లో ప్రజలు ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు అనువైన వేదికను గుర్తించాలన్నారు. కర్నూలు నగరం లో ప్రతి రోజూ యోగా నిర్వహించేందుకు ఒక రోడ్డు ను గుర్తించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కానారేన్సో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

# గ్రంధాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం.

బేతంచెర్ల మే 22 ( పల్లె వెలుగు ). సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం భాగంలో గురువారం నాడు బేతంచెర్ల శాఖా గ్రంధాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ చెప్పించడం విద్యార్థులచే చదివించడం మరియు గేమ్స్, అడిపించడం కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగిందని గ్రంధాలయం శాఖ అధికారిఇ. మధుశేఖర్ తెలిపారు. ఇందులో 13 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు.



# చనుబండ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు, సమర్పించిన మంత్రి కొలుసు పార్థసారధి

## స్వామివారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడుచీఫ్ బ్యూరో:మే:22 పల్లె వెలుగు** చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో వేంచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామివారి పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన, రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, మొదటిగా గ్రామ పెద్దలు భక్తులు,చిన్నారులు,వేదపండితులు, భాజా భజంత్రీలు, మేల,తాలాలతో మంత్రికి ఘన స్వాగతం పలికిన పెద్దలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కు చెల్లించిన అనంతరం భక్తులను ఉద్దేశించి మంత్రి వర్యులు మాట్లాడుతూ, స్వామివారి దయతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు, స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి ప్రార్ధించానన్నారు,చనుబండ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాది అన్నారు,వచ్చే ఏడాది స్వామివారి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో స్వామివారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు,అర్హులైన అందరికి పక్కా ఇళ్లు త్వరలో కట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని అన్నారు,స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు, ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకట్లు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు,స్వామివారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో



అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూటమి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు , భక్తులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

## నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు



**కర్నూలు పల్లె వెలుగు** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని అకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత విభాగ అధికారి అందుబాటులో లేకపోవడం, దస్త్రాలు సక్రమంగా లేకపోవడంపై మేనేజర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా మేనేజర్ మాట్లాడుతూ.. నగరంలో నగరపాలకకు సంబంధించి ఎన్నో సమస్యలు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగానికి వస్తాయని, కాబట్టి ఇక్కడ పనిచేసే సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదన్నారు. వచ్చిన విన్నపాలను తక్షణమే సంబంధిత అధికారులకు పంపించి, ఎప్పటికప్పుడు సమస్య పరిష్కార స్థితిని కనుగొని ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. పని వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందేనని, దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని మేనేజర్ ఆదేశించారు. నగర ప్రజలు తమ కాలనీల్లో చిన్నపాటి సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 7422992299 కి కాల్ లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, అలాగే పురమిత్ర యాప్‌లో సైతం ప్రజలు తమ సమస్యలను తెలుపవచ్చని మేనేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతి, నాగమణి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దేవర ఏర్పాట్లను పరిశీలించిన, డిఎస్పి ప్రమోద్



**దొర్నిపాడు మే 22 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో కొలువుదీరిన మూల పెద్దమ్మ తల్లి దేవర ఏర్పాట్లను ఆర్లగడ్డ డిఎస్పి ప్రమోద్ గురువారం పరిశీలించారు, జూన్ 8 9 ,10, తేదీలలో జరిగే దేవర ఉత్సవ కార్యక్రమాలు గురించి ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు ఈ సందరరేగా డిఎస్పి మాట్లాడుతూ దేవర ఉత్సవ కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిటీ సభ్యులకు సూచించారు ముఖ్యంగా భక్తులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్తు ,బస్సు సౌకర్యం ,పారిశుద్ధ్యం , దూర ప్రాంతాల నుండి వచ్చే మహిళల కొరకు బాత్రూంల సౌకర్యం,వాహనాల పార్కింగ్ స్థలము ,భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తోపులాట లేకుండా ఉండే విధంగా క్యూలైన్లు ఏర్పాటు మొదలగు వాటిని గురించి కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకుని వాటిని పరిశీలించామని ఆయన తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవర కార్యక్రమాలను ప్రశాంతంగా అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని ఆయన అన్నారు, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు సీఐ,ఎస్ఐలు చూసుకుంటారని ఆయన అన్నారు పోలీస్ నిబంధనలనుఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలుఉంటాయని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో సీ,ఐ మురళీధర్ రెడ్డి ,ఎస్సై సత్యనారాయణ ,సిబ్బంది ,భూమా సంతోష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శీను, శంకరయ్య ,చిన్నన్న ,చిన్న పెద్దన్న ,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా అర్జునపురం హరిజనవాడలో హనుమాన్ జయంతి వేడుకలు



**దొర్నిపాడు మే 22 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని అర్జనాపురం గ్రామంలో గల హరిజనవాడలో కొలువైన ఆంజనేయ స్వామి జయంతి వేడుక కార్యక్రమాలను గురువారం గ్రామ ధార్మిక సంయోజకుడు ఇసుకపల్లె శిలువయ్య అధ్యర్యంలో శ్రీ హనుమాన్ జయంతి కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించారు,ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశ్రాంతి ఉపాధ్యాయుడు శ్రీబాల తిమ్మారెడ్డి హాజరై శ్రీ హనుమాన్ జయంతి గురించి భక్తులకు ప్రజలకు వివరించారు, హనుమంతుడు చిరంజీవులనివారిచేతఓం హరి మార్కట, మార్కాటయాస్వాహా అంటూ వారి చేత పారయాణం చేయించ్చారు, ప్రతి ఒక్కరు ఉదయం ఉషాసమయంలో పారాయణం చేస్తే వారు సంపూర? ఆరోగ్యవంతులుగా ఉంటారనితెలిపారు. అదేవిధంగా దొర్నిపాడు గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయం తో పాటు, కేసీ కెనాల్ కట్ట సమీపంలో గల అభయాంజనేయ స్వామి దేవాలయం నందు దొర్నిపాడు గ్రామానికి చెందిన కొమెర్ల ఓబులేసుహనుమాన్ జయంతి సందరరేగా అన్నధాన, ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమలో గులేళ్ళ వెంకట సుబ్బయ్యజిల్లా గ్రామ వికాస్ పర్యావరణ ప్రముఖ్, గ్రామ ప్రజలు పాల్గొనికార్యక్రమానికి విజయవంతం చేశారు

# జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు ....**జిల్లాలో ఉన్న చిన్ననీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, తదితర పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో వాటర్ బాడీస్ కు సంబంధించిన రిపేర్, రెనొనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ ఆర్ ఆర్) స్కీం జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ స్కీం కింద చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.. ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రం నుండి 40 శాతం నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు.. సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, ఎమ్ఐ వర్క్స్ డివిజన్ ఈఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# కురువ విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు...

## విద్యార్థులు చదువుల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందిఎం.పి నాగరాజు





**కర్నూలు పల్లె వెలుగు .** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ నాగరాజు , 134 మంది విద్యార్థులకు జ్ఞాపికలను, నగదు బహుమతులను అందజేశారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ కురువలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న తనం నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. కర్నూలు లో కురువ పేద విద్యార్థుల కోసం ఉచితంగా వసతి గృహం ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రామకృష్ణ వెంకటరాముడు , కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు. ..

# జిల్లా సమస్యలపై మహానాడులో చర్చించి పరిష్కరించాలి




## /జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**నంద్యాల ప్రతినిధి. మే 22 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లాలో అట్టహాసంగా జరుగుతున్న మహానాడులో ప్రజా సమస్యలు ఎక్కడేసిన గొంగళి మాదిరిగా అక్కడే ఉన్నాయని. సిద్దేశ్వర అలుగునిర్మాణము. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని. ఇంకా జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై మహానాడులో చర్చించి అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో (స్వామి రెడ్డి భవన్) పత్రికా విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటి వరకు అమలుపర్చకపోవడం ప్రజా పాలన అమలుపరుస్తామన్న కూటమి ప్రభుత్వ హామీలను అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. రాయలసీమకు తలమానికమైన సిద్దేశ్వరం అలుగునిర్మాణం చేపడితే రాయలసీమ అంతటా సస్యశ్యామలవుతుందని దీనిపై నేటి పార్లమెంటు సభ్యురాలుగా ఉన్న బైరెడ్డి శబరి వారి తండ్రిగారు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పూర్తి చేయాలని రాయలసీమ అంతటా విస్తృతంగా పర్యటించి ప్రభుత్వానికి తగిన నివేదిక ఇచ్చిన నాటి ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోవడం జరిగిందని కూటమి ప్రభుత్వ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న బైరెడ్డి శబరి గారు తన నియోజకవర్గం నందికొట్కూరు పరిధిలో ఉన్న సిద్దేశ్వరం అలుగునిర్మానంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించిపూర్తి చేయాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి పరిష్కరించాలని. ఈనెల 31వ తేదీ జరుగు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వద్ద జరుగు ఆందోళన కార్యక్రమానికి సిపిఐ.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తమ పూర్తి సంఘీభావని ప్రకటిస్తున్నామని అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న మహానాడులో తెలుగుదేశం శాసనసభలు అందరూ సిద్దేశ్వరం అలుగునిర్మానంపై ఒక తీర్మానం చేసి అమలు చేసే విధంగా చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# ఆంజనేయ స్వామికి పంచామృత విశేష అభిషేకం



**నంద్యాల ప్రతినిధి. మే 22 . (పల్లె వెలుగు ):**నంద్యాల భగవత్ సేవా సమాజ్ పాలకవర్గం వారి ఆధ్వర్యంలో కోదండ రామాలయం ప్రధాన అర్చకులు ప్రహ్లాద స్వామి వారి నేతృత్వంలో ధనుంజయ స్వామి, నరసింహ శర్మ, రామచంద్ర స్వామి అర్చకత్వంలో ప్రాతఃకాలంలో శ్రీ భక్తాంజనేయ స్వామి మూల విరాట్, ఉత్సవ మూర్తులకు పంచామృత విధాన విశేష అభిషేకం నిర్వహించారు. విచ్చేసిన భక్తులందరికీ పాలతో స్వామి వారికి అభిషేక సేవ అనంతరం ఆకు పూజలు, విశేష సింధూర అర్చన, శ్రీ భక్తాంజనేయ భజన మండలి బృందం వారి కీర్తనలతో, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము పిదప స్వామి వారికి విశేష మంగళ హారతి, పాలకవర్గం వారు అందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంకాలం స్వామి వారి వేషాలతో, కోలాట బృందం వారి ప్రదర్శనలతో, శ్రీ భక్తాంజనేయభజన భజన మండలి వారి కీర్తనలతో స్వామి వారికి పల్లకి సేవ విశేష మంగళ హారతులు,తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.



# పేరుకు పోతున్న గుర్రపుడెక్క





**కొత్తపల్లి పల్లె వెలుగు :** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయి. దీంతో కృషా?నదికి వరద ప్రవాహం ఎక్కువైంది. దీంతో గురువారం మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమ ప్రాంతంలో వెలసి ప్రాచీన సంగమేశ్వరాలయం సమీపంలో కృషా?జిలాలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఈ వరద ప్రవాహనికి ఎగువ ప్రాంతం నుంచి గుర్రపు డెక్క ఆకు ఎక్కువగా కృషా?నదీ తీరం వెంట చేరుతుంది. ఈ ఆకు చేరుతుండడంతో నదిలో చేపలవేటకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని మత్స్యకారులు వాపోతున్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు.

**బేతంచెర్ల మే 22 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల పట్టణ పరిధిలోని మిస్ప ఆశ్రమంలో జోజమ్మ (90 సం) చాలా కాలంగా మిస్ప ఆశ్రమంలో జీవిస్తూ ఉండేది. అనారోగ్యంతో మృతి చెందింది. ఈమె అనారోగ్యంతో ఉన్నప్పుడే,గత పది రోజులు ముందే నా అంత్యక్రియలు క్రిస్టియన్ పద్ధతిలో నిర్వహించాలని ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు భాషని కోరినదని,పోలీసు వారికి విషయం తెలిపి, ఆమె చివరి కోరిక ప్రకారమే క్రిస్టియన్ పద్ధతిలో, భోజమ్మ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడం జరపడమైనది. ఈ కార్యక్రమంలో పుల్లని రాజు, జేబీవుల రవి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నిత్యవసర సరుకుల పంపిణీ రేషన్ డీలర్లకు ఇవ్వడంతో హర్ష వ్యక్తం చేసిన మండల రేషన్ డీలర్లు

**పాములపాడు 22 పల్లె వెలుగు**:-ఇంటింటి రేషన్ వాహనాలను రద్దు చేసి, మళ్లీ (రేషన్)చౌకధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర?యంపై పాములపాడు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణరావు, కార్యదర్శి-ఎస్.టి.హుస్సేన్, మండలంలోని డీలర్లు అందరూ తహసిల్దార్ జి.సుభద్రమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా పాములపాడు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి- పవన్ కళ్యాణ్, మంత్రి నాదెళ్ల మనోహర్, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాంద్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల ఫోటోలకు పాలాభిషేకం చేశారు. అనంతరం తహసిల్దార్-జి.సుభద్రమ్మ కు, కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. స్వీట్లు ఒకరికి ఒకరు తినిపించుకొని రేషన్ డీలర్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందరరేగా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణం రావు, కార్యదర్శి ఎస్పి.హుసేన్ లు మాట్లాడుతూ 'గత ప్రభుత్వం డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతోపాటు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి అన్నారు. ఇప్పుడు వాటిని రద్దు చేసి తిరిగి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సరుకుల పంపిణీ చేయాలనే నిర?యంతో . డీలర్ల వ్యవస్థపై సీఎం నమ్మకం ఉంచారంటూ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ప్రజా పంపిణీ సక్రమంగా చేయాలని చేపట్టడం మైనది ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ జి.నాగేశ్వర్ రెడ్డి, సెక్రటరీ ఎం.వి. సుధాకర్, సహాయ కార్యదర్శి-ఎస్.టీ.హుస్సేన్, శేఖర్, గోపాల్ రెడ్డి,సునీల్, ఉస్మాన్ అలీ, నరసింహులు, బి. వెంకటసుబ్బయ్య, బుడ్డన్న, జనార్ధన్,విజయ,హైమావతి, పద్మావతి, కదిరన్న, సంజన్న, మాణిక్యరావు, పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్.



**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబుప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , తన సిబ్బందితో కలిసి గురువారం కర్నూలు కోత్తపేట దగ్గర ఉన్న ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లో 50 మంది ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కు విడియోలు చూయించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఆటో డ్రైవర్ లు డ్రైవింగ్ లెసెన్సులు , ఆటోలు నడిపేటప్పుడు ఆటోల రికార్డులు తప్పక కలిగి ఉండాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.

# చుంచులూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మద్రిపాడు మే 22 పల్లె వెలుగు** చుంచులూరు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్తు లందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా వివిధ రకాల అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు మరియు పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ... డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున్ రెడ్డి



**జూపాడుబంగ్లా మే 22పల్లె వెలుగు)** మండల పరిధిలోని పి. లింగాపురం గ్రామంలో సురేంద్ర, సునీత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, సర్పంచు, జిల్లా అధికార ప్రతినిధి కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, మండల కన్వీనర్ తోకల క ృషా?రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి నాగచైనా రెడ్డి, నూతన దంపతులను ఆశీర్వదిస్తూ పిల్లాపాపలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ విద్యార్థులు "షైనింగ్ స్టార్స్ అవార్డు"లు ఇవ్వడం గర్వకారణం ప్రిన్సిపల్-:



**పాములపాడు మే 22 (పల్లె వెలుగు**:-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 10వ తరగతి టాపర్లను సత్కరించడానికి "షైనింగ్ స్టార్స్" అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ఐటీ %౮% మానవ వనరుల అభివ ృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని, తన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యున్నత మార్కులు సాధించిన 47 మంది విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు "షైనింగ్ స్టార్స్" అవార్డులతో సత్కరించారు. తదుపరి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం ప్రభుత్వ పాఠశాలల బలాన్ని చూపిస్తుందని అంటూ, అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థకు "బ్రాండ్ అంబాసిడర్లు" అని కొనియాడారు. ఈ విషయంపై పాములపాడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్-నాగ రవీంద్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సైనింగ్ స్టార్స్ అవార్డులు పొందిన విద్యార్థుల్లో 593 మార్కులు సాధించిన మల్లన్న, 591 మార్కులు సాధించిన జాల.యశస్విని ఇద్దరూ మన పాఠశాల విద్యార్థులు కావడం హర్షనించదగ్గ విషయమని, మంచి మార్కుల కోసం కష్టపడి చదివిన విద్యార్థులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, వారి ప్రతిభకై అనునిత్యం క ృషిచేసిన తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. మన ఆదర్శ పాఠశాలలో పదో.తరగతికి రాబోయే విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు జాల.రామ్మోహన్, పాములపాడు మోడల్ స్కూల్ పిఇటి కే.సాయి క ృష?, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



# కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శం



**జూపాడుబంగ్లా మే 22 (పల్లె వెలుగు** కార్య సాధకుడికి హనుమంతుడే ఆదర్శమని, ప్రత్యేకించి యువ త ఆశించిన లక్ష్యాన్ని చేరుకో వాలంటే హను మంతుని పట్టుదల పరాక్రమం అలవ రచుకోవాలని తెలుగు పండితులు, ధార్మిక ప్రవచకులు డి. పార్వతి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని పారుమంచాల గ్రామం, జూపాడుబంగ్లాలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధార్మిక సభా కార్యక్రమంలో హనుమంతుని గుణ పరాక్రమాలపై వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని ప్రత్యేకించి యువత సరైన మార్గంలో నడవాలంటే బాల్యంనుండే ధార్మిక చింతనను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా ఆంజనేయ స్వామికి సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చన, స్థానిక భజన మండలిచే హనుమాన్ ఛాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేష భట్టాచార్యులు జితేంద్రయ్య, పోచా లోకేశ్వర్ రెడ్డి, మండ్ల పాలరాముడు, జనార్దన్ రెడ్డి, దివాకర్ రెడ్డి, మందడి సుబ్బారెడ్డి, ఆంజనేయులు, వెంకటస్వామి, వెంకటరమణ, పుల్లయ్య, శేఖరు, హరి, శేఖర్ నాయుడు, సాములు, చిన్న స్వాములు, చిన్న బాబయ్య, సురేశ్, వెంకటేశ్వర్లు, రమణయ్య, చెన్నప్ప నాయుడు, జోగి ఆంజనేయులు, పిండి వెంకటేశ్వర్లు, శ్రీ సీతారామాంజనేయ స్వామి భజన మండలి బ ృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి




**కొలిమిగుండ్ల పల్లె వెలుగు** ప్రతినిధి:- కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల గ్రామంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. వివరాల్లోకి వెళితే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమరత సేవ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను వాసులు ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల గ్రామంలో హనుమాన్ జయంతిని నిర్వహించడం, అంతేకాకుండా స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి మీర్జాపురం దగ్గర ఉన్నటువంటి ఆంజనేయ స్వామి గుడి దగ్గరికి నడుచుకుంటూ జైశ్రీరామ్ అంటూ భక్తి గానంతో దిక్కులు ఎక్కడిళ్లే లాగా గట్టిగా భక్తి భావంతో భక్తి గానాలు చేసుకుంటూ మీర్జాపురం ఆంజనేయస్వామి గుడి దగ్గరికి వెళ్లడం జరిగినది. ఇలా వెళుతూ ఉంటే చూడముచ్చటగా, రమణీయంగా, కన్నుల విందుగా ఉంది అంటూ గ్రామ ప్రజలు సంతోషంతో విరాజిల్లిపోయారు. గతంలో మా చిన్నతనంలో ఇలా మన యొక్క హిందూ పండుగలు చేసుకునే వారమని ప్రజలు గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఇప్పుడు చేయడం చాలా సంతోషకరమైన విషయమని హిందుత్వం పటిష్టంగా ఉండడం, హిందువులు ఐక్యంగా ఉంటూ ఇలాంటి హిందూ పండుగలను అంగరంగ వైభవంగా ఈ కాలం పిల్లలకు తెలియజేసే విధంగా చేయడం చాలా మంచి పని అని గ్రామ ప్రజలు ఆనందభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ఎస్ శ్రీనివాసులు, సియాస్ రెడ్డి, జయ, రాము నాయక్, వడ్డే వెంకటయ్య, లక్ష్మయ్య స్వామి, వివిధ హిందూ ఐక్యత సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా ప్రకటించడం చాలా సంతోషకరం

## ఆనం కికృతజ్ఞతలు తెలిపినముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా.



**మద్రిపాడు మే 22 పల్లె వెలుగు**: ఆత్మకూరు పట్టణంలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో రాష్ట్ర దేవదాయ ధర్మోదయ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి మద్రిపాడు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడును ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా ప్రకటించడం చాలా సంతోష కరంగా ఉందని మద్రిపాడు మండలం ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి కి క ృతజ్ఞతలు తెలియజేశారు.

# డిజిటల్ విధానంలో స్త్రీ నిధి రుణాల చెల్లింపులకు శ్రీకారం







## స్త్రీ నిధి యాప్ ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ చీఫ్ బ్యూరో మే 22 పల్లె వెలుగు** పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధి అభివ ృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్త్రీనిధి- ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్ధిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, బ్యాంకుల మరియు ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్దతుల ద్వారా 48 గంటలలోపు అందించేందుకు స్త్రీ నిధి చర్యలు చేపట్టింది. ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శత కొరకు మరియు చెల్లింపుల భద్రతా కోణంలో లబ్ధిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా " ఎస్ త్రీ నిధి పేరుతో ఒక డిజిటల్ యాప్ ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ. హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ( ఎస్ ఈ ఆర్ పి ) మంత్రి, కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న క ృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్ధతిలో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వ ృధా అవడంతో పాటు, ఆర్థిక లావాదేవీలపై అవగాహనా లోపం మరియు తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించాము వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ అంశాలను ద ృష్టిలో ఉంచుకుని గ్రామీణ మహిళల ఆర్థిక పురోగతిని మరింత వేగవంతం చేయడం కోసం మరియు వారిని మైక్రో ఫైనాన్స్ భారిన పడకుండా కాపాడటం కోసం స్త్రీనిధి సంస్థ ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేయడం హర్షనీయంశం అని అన్నారు. డిజిటల్ విధానం లో స్త్రీ నిధి యాప్ ద్వారా చెల్లింపుల సౌకర్యాన్ని కల్పించడం ద్వారా లబ్దిదారులకు మేలు చేకూరుతుందన్నారు. అంతేకాకుండా ఎస్ హెచ్ జి సభ్యులు నేరుగా ఈ యాప్ ను వాడేందుకు వారికీ పూర్తి అవగాహన కల్పించే దిశగా స్త్రీనిధి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా యాప్ ను అమలులోకి తీసుకురావడానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా సహకరంచిన బ్యాంకింగ్ భాగస్వాములను అభినందించారు. లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఎలాంటి పొరపచ్చాలు జరగకుండా బ్యాంకు వారు జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంస్థ, బ్యాంకు అధికారులు మరియు ఎస్ హెచ్ జి సభ్యుల మధ్యన ఎస్త్రీ నిధి యాప్ ను ప్రారంభించారు. భవిష్యత్తులో ఈ స్త్రీనిది యాప్ ను విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్ళడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రిగారి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవీ చేసి చూపించడం జరిగింది. డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీస్కురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిది సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీ భాస్కర్ రావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్ లో యూనియన్ బ్యాంకు ను భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. సెర్ప్ మరియు స్త్రీనిధి సంస్థలలో చోటుచేసుకుంటున్న విప్లవాత్మకమైన సాంకేతిక మార్పుతో గ్రామీణ మహిళలకు జరుగుతున్న ఆర్థిక మోసాలను అరికట్టవచ్చు అని తెలిపారు. అనంతరం సెర్ప్ సీఈఓ శ్రీమతి వాకాటి కరుణ ఐఏఎస్ మాట్లాడుతూ స్త్రీనిధి, సెర్ప్ సంస్థలో అంతరాగేమని, గ్రామీణ మరియు పట్టణాలలో ఉన్న పేద మహిళల ఆర్థిక అభివ ృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి, సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు మరియు స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ .

## నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి.



**కర్నూలు పల్లె వెలుగు.** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మధు సుధన్ గౌడ్ , కర్నూలు సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది, హెూంగార్డ్స్ తో కలిసి కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని షరీన్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్ , ట్రబుల్ మాంగర్స్ ఇళ్లల్లో తనిఖీలు చేశారు. పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 12 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. షరీన్ నగర్ ప్రజలతో నాల్గవ పట్టణ సిఐ మధుసుధన్ గౌడ్ మాట్లాడుతూ ... నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

# అక్రమ మధ్యం అమ్మితే చర్యలు తప్పవు

## -ఎస్ ఐ ఆర్ జయ శేఖర్

**కొత్తపల్లి- పల్లె వెలుగు** : గ్రామాలలో ఎవరైనా సరే అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తప్పవని ఎస్ఐ ఆర్.జయశేఖర్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా ఎవ్వరు మద్యం అమ్మకూడదని చెప్పారు. ఇందులో భాగంగానే గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన నాగేంద్రం అనే వ్యక్తి ఇంటి వద్ద విక్రయానికి సిద్ధంగా ఉంచిన 63 మద్యం క్వాటర్ బాటిల్లను స్వాదీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 22 పల్లె వెలుగు** నగరపాలక సంస్థ పరిధిలోని భూపాల్ హౌసింగ్ కాలనీలోని పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 50 వార్డులోని భూపాల్ హౌసింగ్ కాలనీ, తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను గురువారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేయాల్సిన పనుల గురించి ప్రజలు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీలోని పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే సీసీ రోడ్లు ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేయాలని అన్నారు. ప్రధాన రహదారి పక్కన వెళుతున్న మురుగునీటి కాలువ నీరు రోడ్డుపైకి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి , డి.ఈ. వెంకటప్రసాద్,



సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి



**అమలపాడు మే 22 ( పల్లె వెలుగు –**:పాములపాడు మండలం జూటూరు గ్రామానికి చెందిన గోరంట్ల సత్యం అను వ్యక్తి జూటూరు గ్రామం %ఖజ% కెనాల్ తూము వద్ద వున్న అరుగు మీద అనుమానాస్పద స్థితిలో మృతి చెందినాడని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది. వివరములలోనికి వెళితే సదరు వ్యక్తి నిన్నటి దినము రాత్రి 8 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన మధు మరియు నరేశ్ అనే వ్యక్తులతో కలసి మద్యం సేవించినాడని, తిరిగి 9.30 గంటల సమయంలో ఇంటికి వచ్చి, తన తల్లితో కలసి భోజనం చేసి, మరలా రాత్రి 10 గంటల సమయంలో బయటికి వెళ్ళి వస్తానని తిరిగి రాలేదని, ఉదయం ఉపాధి హామీ పథకం పనికి వెళ్ళిన కూలీలు సదరు మృతుడు సత్యంను %ఖజ% కెనాల్ గట్టు మీద అనుమానాస్పద స్థితిలో పడి ఉండటం చూసి, సదరు విషయాన్ని తన తల్లికి తెలిపినారని, తన తల్లి మరియు కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్ళి చూడగా అతను మృతి చెంది వున్నాడు. మృతిని తల్లి గోరంట్ల లక్ష్మిదేవి యొక్క ఫిర్యాదు మేరకు, పాములపాడు %ూ×% కె. సురేష్ బాబు గారు కేసు నమోదు చేసి, పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేయుచున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.



### అంగరంగ వైభవంగా గ్రామోత్సవం.
### భక్తులందరికీ ఉచిత అన్నదానం

**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల 40వ జాతీయ రహదారి ప్రక్కన వెలసినటువంటి శ్రీ నెట్టికంటి అభయారణ్య ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న విశేష పూజలు అన్నదాన కార్యక్రమాలు కళాకారుల ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలు భక్తజన హృదయాలలో ఆధ్యాత్మిక వైభవం నెలకొన్నది. సాయంత్రం భక్తుల హనుమాన్ చాలీసా హనుమాన్ భక్తి గీతాలు ఆరాధనలతో కళాకారుల చెక్కభజన కార్యక్రమాలతో వెంకటాపురం గ్రామం లో వెలసినటువంటి శ్రీ నెట్టికంటి అభయాంజనేయ స్వామి వారి గ్రామం స్థలం అత్యంత వైభవంగా సీతారామ లక్ష్మణ స్వాముల వారికి భక్తులు కాయ కర్పూరం ఆకు పూజ నిర్వహించి తమ ముక్కులను ఈ సందర్భంగా అర్చక స్వాములు మాట్లాడుతూ భూతప్రేత పిశాచాలు సైతం హనుమంతుడి పేరు చెబితే భయపడి పారిపోతాయని మహా రోగాలు మటుమాయం అవుతాయని. శని ప్రభావం వల్ల కలిగే బాధలూ తొలగిపోతాయని తెలిపారు.. మంచి బుద్ది కలుగుతుందని. కీర్తి లభిస్తుందని. ధైర్యం వస్తుందని. హనుమంతునికి 5 సంఖ్య చాలా ఇష్టమని. అందుకే ఐదు ప్రదక్షిణలు చేయాలని భక్తులకు సూచించారు.. అరటి , మామిడి పళ్ళ అంటే ఆయనకు ప్రీతి.చైత్ర పౌర్ణమి నుంచి వైశాఖ బహుళ దశమి వరకు హనుమాన్ చాలీసా ఎవరైతే జపిస్తారో వారికి కార్య జయం , అనుకున్న పనులు సకాలంలో పూర్తయి , మనసులోని కోరికలు నెరవేరుతాయన్నారు. సంతానం కోసం ఎదురుచూసే దంపతులు ఈ శుభ సమయంలో హనుమాన్ చాలీసా పారాయణ చేసి అరటిపండు నివేదించి. ఈ ఫలాన్ని ప్రసాదంగా స్వీకరిస్తే తప్పకుండ సంతాన భాగ్యం కలుగుతుందని కురువనుండి భక్తులు భావిస్తున్నారని తెలియజేశారు. గ్రామోత్సవంలో ఆంజనేయ స్వామికి భక్త జనం నీరాజనాలు పలికారు గ్రామ పెద్దలు ప్రజలు ప్రముఖులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**పాములపాడు మే 22 ( పల్లె వెలుగు )–**: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు గురువారం మండలంలోని రామాలయాలలో ఆంజనేయస్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయమే ప్రజలు విశేష పూజలు నిర్వహించి ప్రజలకు తీర్థప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు భక్తులు పాల్గొన్నారు



## నవధాన్యాల సాగుతో నేల సారవంతం..



**జూపాడుబంగ్లా మే 22 పల్లె వెలుగు** ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాల సాగు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన పంటను ఉత్పత్తి చేయడంతో పాటు నేలను సారవంతం చేసుకోవచ్చని ఏపిఎం అంబమ్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ ఏడాది పొడుగునా నేలలో పలు రకాల పంటలను సాగు చేయడం ద్వారా భూసారం తగ్గిపోతుందన్నారు. అదే ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఎకరాకు 10 కిలోల చొప్పున సాగు చేస్తే నేల సారవంతంగా ఉంటుందని చెప్పారు. నవధాన్యాల సాగుతో భూమిలో సూక్ష్మ, పశువుల మేత వల్ల పాల దిగుబడితోపాటు పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ప్రస్తుత పరిస్థితులలో భూమి పూర్తిగా తన సారాన్ని కోల్పోయిందని తిరిగి భూమి సారవంతం కావాలంటే మళ్ళీ భూమిలో ఆర్గానిక్ కంటెంట్ పెంచాలంటే రసాయనిక వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతి పద్ధతులతో నవధాన్యాల సాగు తప్పనిసరిగా చేయాలని 365 రోజులు పంటలతో భూమిని కప్పి ఉంచాలని అలా చేయాలంటే ముందు నవధాన్యాల సాగు ప్రతి ఒక్క రైతు కూడా చేయాలని పిలుపునివ్వడం జరిగింది. చీడ పీడల నుండి తట్టుకుంటుంది. నేల గుల్లబారి వానపాముల అభివృద్ధి జరుగుతుందన్నారు. కావున రైతులందరూ పి ఎం డి ఎస్ నవధాన్యాల కిట్లను ఉపయోగించుకోవాలని ఒక కిట్టు కేవలం 1100 రూపాయలు నవధాన్యాల కిట్లను మహిళా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావలసినవారు వారు ఏపీఎం అంబమ్మ 9177101426, సీసీ క్రిష్ణ 9618901697, బాలస్వామి 9849795625 కావలసిన రైతులు ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ని ఓ క్రిష్ణ, సీసీ నియోజకవర్గం జడ్పీఎస్ఎఫ్ కోఆర్డినేటర్ అయ్యన్న స్వామి, సీసీలో దన్ సింగ్ నాయక్, గాంధీ, నాగేశ్వరరావు, రమేష్ నాయక్, బాలస్వామి, ఎఫ్ఎంఎస్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







### పట్టణం నిండా భక్తి శ్రద్ధల శోభాయాత్ర
### భక్తులకు మూడు పూటల అన్నదానం

**రుద్రవరం (ప్రతినిధి మే 22 పల్లె వెలుగు):** నంద్యాల జిల్లా రుద్రవరం గ్రామంలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. పడమటి వీధిలో వెలసిన ఈ ఆలయం స్వామివారి భక్తులతో కిటకిటలాడింది. ఉదయం 7 గంటలకు పంచామృత అభిషేకంతో ఆరంభమైన పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకారం, మహా మంగళహారతి నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. స్వామివారి భక్తి చైతన్యాన్ని నింపే ఈ దృశ్యాలు అక్కడి భక్తులను ఆధ్యాత్మిక లోకంలో తేలటానికి కారణమయ్యాయి.

**భక్తిశ్రద్ధల శోభాయాత్ర – సమాజానికి సందేశం**

సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించబడింది. స్వామివారి మూర్తిని అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి, భజనలతో, కోలాటాలతో ఊరేగింపు జరిపారు. చిన్నా పెద్దలు అందరూ భాగస్వాములై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర భక్తికి తోడు ఒక గొప్ప సామాజిక సందేశాన్నీ అందించింది – "ఆంజనేయ స్వామి ఓ అద్భుత శక్తి – భక్తి, శౌర్యం, సత్యం, సేవకు నిదర్శనం. ఆయనను నమ్మితే మనిషిలో ధైర్యం, వినయం, సేవా భావం పెరుగుతాయి. నేటి సమాజంలో ఆ విశ్వాసం అవసరం."

**అన్నదానంతో ఆదరణ** దేవస్థానం వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు పూటల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ప్రసాద భోజనం, రాత్రి భక్తుల రాకతో భోజన ఏర్పాట్లు చేసినారు. స్వచ్ఛత, శ్రద్ధతో చేసిన ఈ అన్నదానం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. గ్రామ సమైక్యతకు నిలువెత్తు నిదర్శనమైన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆంజనేయ స్వామి భక్త బృందం, రుద్రవరం గ్రామ ప్రజలు, మండల పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది రుద్రవరం సమాజ శక్తిని, సాంప్రదాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటిచెప్పే సందర్భంగా నిలిచింది.ఈ వేడుకలు భక్తులకు భక్తి, సమాజానికి చైతన్యం, యువతకు మార్గదర్శకత్వాన్ని అందించిన పవిత్ర ఘట్టంగా అభివరి?ంచవచ్చు.





## ఒకే కల్యాణ మండపంలో హిందూ, ముస్లిం పెళ్లి వేడుకలు



**పూణే మే 22 పల్లె వెలుగు ప్రతినిధి** పూణేలోని ఓ వివాహ వేదిక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఒకే కల్యాణ మండపంలో హిందూ, ముస్లిం పెళ్లి వేడుకలు జరిగాయి. పూణేలోని వాన్వరియే ప్రాంతంలో ఓ హిందూ జంట వివాహం జరుగుతుండగా భారీ వర్షం ఆటంకం కలిగించింది. దగ్గర్లోనే మరో ముస్లిం జంట వివాహ రిసెప్షన్ జరగడాన్ని గమనించిన హిందూ కుటుంబ సభ్యుల కొద్దిసేపు కల్యాణ మండపాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముస్లిం కుటుంబం అవకాశం ఇవ్వడంతో హిందూ జంట పెళ్లి జరిగింది.

# బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి







### బస్టాండ్ లో ప్రయాణీకులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలి
### రెండు ప్లాట్ ఫామ్ లకు ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి
### టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలి
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు.....**బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ను ఆదేశించారు.. గురువారం సాయంకాలం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, పార్కింగ్ ను, హోటల్ లను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఎంట్రన్స్ వద్ద ఉన్న హోటల్ కి వచ్చినవారు వాహనాలను ఎలా పడితే అలా పార్కింగ్ చేయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత లేదని, పారిశుధ్యం మెరుగుపరచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్టేషన్ మేనేజర్ ను ఆదేశించారు.. బస్టాండ్ లో ఉన్నటువంటి ప్లాట్ఫామ్ లను పరిశీలిస్తూ అక్కడ ఉన్న ప్రయాణికులతో మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించగా?? నంద్యాల కి వెళ్లాలని సమాధానం ఇస్తూ తనకి నంద్యాల వెళ్లే బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉంటుందని తెలియదని కలెక్టర్ కి వివరించారు.. చదువురాని ప్రయాణికుల కొరకు వారు వెళ్లాలిన బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉందని తెలియజేసే విధంగా ఒక మార్గదర్శకుని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసి ఆర్ఎం ను ఆదేశించారు.. అదే విధంగా సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.. బస్టాండ్ లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మరియు కూల్ డ్రింక్ షాపులను సందర్శిస్తూ వాటర్ బాటిల్ పేరు కిన్లే కాకుండా కిన్స్ లీ ఉందని, వాటికి ఐఎస్ఐ మార్క్ ఉందా ? లేదా?? అనే విషయాలను పరిశీలించాలని, ఒరిజినల్ లేదా డూప్లికేటా అని పరిశీలించాలని కలెక్టర్ కర్నూలు అర్బన్ , అర్బన్ తహసిల్దార్ లను ఆదేశించారు.ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నోట్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. .బస్టాండ్లో ఉన్న టాయిలెట్ లను పరిశీలిస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫినాయిల్ బాల్స్ ఉంచాలని, అదే విధంగా ఇండియన్, వెస్టర్న్ కమోడ్ లు కొత్తవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు..ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ద్వారా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు..ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రెండు ప్లాట్ ఫామ్ లకు కలిపి ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు...బస్టాండ్ లో ఉన్న ఉచిత మినరల్ వాటర్ ఛాంబర్ ను పరిశీలిస్తూ ఈ విధంగా అపరిశుభ్రతగా ఉంటే ఏ ప్రయాణికుడు నీళ్ళు తాగగలరని, కనీసం ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని, వీటిని సరైన రీతిలో మైంటైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను, ఈఈ ని ఆదేశించారు..బస్టాండ్ ప్లాట్ ఫామ్ లో పైకప్పు పెచ్చులు ఊడడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఈఈ ని ఆదేశించారు...



# దుమ్ము దులిపిన కేఈ

**మేయర్ తో కుమ్మకు రాజకీయం.**
**వైసిపి నాయకులతో వ్యాపారాలు..**
**నమ్ముకున్న కార్యకర్తలను కాదని**
**వైసీపీకి పనులు**
**నెలరోజులు వేచి చూస్తాం.**
**లేదంటే రంగంలోకి దిగుతాం.**
**పులి బిజెపిలోకి పోయిన బిడ్డ టిడిపిలో**
**ఉంటూ పార్టీకి ద్రోహం చేస్తోంది.**
**మహానాడులో మంత్రి టీజీ భరత్ పై**
**కేఈ ప్రభాకర్ ఫైర్**

పల్లె వెలుగు రాయలసీమ పులి టీజీ వెంకటేష్ బిజెపి లోకి వెళ్లిన బిడ్డ టిడిపిలో ఉండి పార్టీకి వెన్నుపోటు పొడుస్తోందని మాజీ మంత్రికి %ఎవ%.ప్రభాకర్ ధ్వజమెత్తారు. గురువారం కర్నూలు నగర శివారులోని కమ్మ సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా మహానాడు కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ ను టార్గెట్ చేస్తూ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి టీజీ భరత్ మేయర్ తో లోపాయికారి ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మేయర్లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టి తొలగిస్తుంటే.. కర్నూల్లో మాత్రం మేయర్ తో కుమ్మక్కై వాటాలు పంచుకుంటున్నారని మండిపడ్డారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాదని వైసీపీలో నుంచి వచ్చిన వారికే పదవులు, కాంట్రాక్టు పనులు దక్కుతున్నాయని ఆరోపించారు. గత వారంలో జిల్లా కేంద్రంలో పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు కూడా ఇదే విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావించిన అప్పటికి చలనం లేకపోవడం జిల్లా నాయకుల్లో చర్చకు దారి తీసింది అన్నారు. పైగా వైసిపి నాయకులతో వ్యాపార లావాదేవీలు చేస్తూ పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. మేయర్ విషయంలో విషయంలో నెల రోజులు గడువు ఇస్తాము.. మంత్రి తీరులో మార్పు రాకపోతే ప్రత్యక్ష కారణ చరణకు దిగుతామని హెచ్చరించారు. మీరు విషయంలో అవసరమైతే జిల్లాలోని పార్టీ నాయకులందరిని పిలిస్తే ఇదే విషయంపై మంత్రి ఇంటి వద్ద లేదా మౌర్య ఇన్ హెటల్ వద్ద కానీ ఎక్కడైనా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని.. మంత్రి టిజి భరత్ ఆలోచించుకొని ఈ విషయంపై స్పందించని పక్షంలో సీఎం చంద్రబాబు చంద్రబాబు వద్దే తేల్చుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 18 వార్డులు నగరపాలక సంస్థలో ఉన్నాయని ఇదే విషయంపై పాణ్యం ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మహానాడు కార్యక్రమాలు జరుగుతుంటే మంత్రి కనీసం కార్యక్రమానికి హాజరు కాకపోవడం పైగా కర్నూల్ నియోజకవర్గం



పంపకపోవడం పై పలువురు నాయకులు చర్చించుకోవడం కనిపించింది. జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి కల్పించుకొని కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి కొన్ని సమస్యలు తీర్మానంలో పొందుపరుస్తున్నామని కవర్ చేసే ప్రయత్నం చేశారు. మరోవైపు మంత్రి టీజీ భరత్ తీరుపై జిల్లాలోని ఎమ్మెల్యేలు పలువురు సీనియర్ నాయకులు అసంత ృప్తిగా ఉన్నట్లు మహానాడు జరిగిన తీరును బట్టి స్పష్టమైతుంది.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 22 పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. స్థానిక శివాలయం సర్కిల్లోని తన కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలకు సభ్యత్వం సంబంధించిన కార్డులతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంపించిన సందేశ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన పేద ప్రజల సంక్షేమ కోసమేనని గత ప్రభుత్వం మాదిరి దోచుకునే విధానాలు ఉండవని ఆయన తెలిపారు. రేషన్ సరుకుల సంబంధించి గత ప్రభుత్వం రేషన్ ప్రజలకు అందిస్తామని ప్రత్యేక వ్యాన్లు ఏర్పాటు చేసి వాటి ముసుగులో అక్రమ రవాణా చేసేయని వాటిని నియంత్రించడం కోసమే నేడు రేషన్ వ్యాను రద్దు చేయడం జరిగిందన్నారు. రేషన్ పరంగా ఎక్కడ అవినీతి జరిగినా ప్రజలు స్వఛరేదంగా ఫిర్యాదు చేస్తే కూటమి వారి పైన ఎటువంటి వారిపైన చర్యలు తీసుకోవడానికి వెనకాడ బోధన్నారు. ప్రజా సమస్యల కోసం పరిష్కరించేందుకే జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేటి నుంచి వర్చువల్ సమావేశాలను ఒక్కోసారి ఒక్కో నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ వచ్చినప్పుడు వారి సమస్యలు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సైనికులు హరీష్ కుమార్, మణిదీప్, చంద్రకాంత్, రాంబాబు యాదవ్, హరి, బాలాజీ, ఉట్టి వీరయ్య, నరేంద్ర రాయల్, వీర మహిళలు సుకన్య, శోభ, కాపు సంఘ నాయకులు అల్లం చంద్రశేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ప్రీ ఎక్లంప్సియా దినోత్సవం..

**గర్భాదారణ సమయంలో వచ్చే ప్రీఎక్లంప్సియా వ్యాధి ప్రాణాంతకం..**
**ప్రీఎక్లంప్సియా అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్...**



ఏలూరుచీఫ్ బ్యూరో,మే,22:పల్లె వెలుగు ప్రెగ్నెన్సీముందు లేదా ప్రెగ్నెన్సీ సమయంలో అధిక రక్తపోటు(బి.పి.) ఉంటే తక్షణమే వైద్య నిపుణులతో సలహా పొందడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ప్రపంచ ప్రీ%--%ఎక్లంప్సియా దినోత్సవం సందర్భంగా ప్రీ%--%ఎక్లంప్సియా వ్యాధిపై అవగాహన కలిగించే పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ%--%ఎక్లంప్సియా తల్లీ, శిశువు ఇద్దరికి ప్రమాదకరంగా ఉంటుందని దీని మూలంగా మాత ృ శిశు మరణాలకు కారణం అవ్వచ్చన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించడంతోపాటు వ్యాధిని నివారించడానికి అవసరమైన చర్యలను తీసుకునేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. దీనిలో భాగంగా రక్తపోటును(బి.పి.) క్రమం తప్పకుండా తనిఖీ చేయించడం, మూత్రపరీక్షలు చేయిండం ద్వారా ఈ వ్యాధిని ముందుగా గుర్తించే అవకాశాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. అధిక తలనొప్పి, శ్వాశ తీసుకోవడంలో కష్టం, ఉదరంలో నొప్పి, తల, చేతులు లేక కాళ్ళవాపులు, మూత్రం ఎక్కువగా రావడం, కంటిచూపులో తేడావంటి ప్రీ%--%ఎక్లంప్సియా వ్యాధి లక్షణాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ డా. రాజీవ్, డిఐవో డా. నాగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి పి.శారద,పలువురు మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రాలో ప్రజలను భాగస్వామ్యం చేయండి..

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి..**

ఏలూరుచీఫ్ బ్యూరో,మే,22: పల్లె వెలుగు యోగాంధ్రలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జిల్లా, మండలస్ధాయి అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి టెలికానారెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 21 వరకు యోగా ప్రాముఖ్యతను విస్త ృత ప్రచారం ద్వారా ప్రజల్లో చేతన్యం కలిగించాలన్నారు. యోగా ప్రాముఖ్యతను తెలిపేలా విద్యార్ధినీ, విద్యార్ధులకు ఆయా రంగాల్లోని వారికి వివిధ పోటీలను నిర్వహించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండల, గ్రామస్ధాయి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండలంలో యోగా శిక్షకులను గుర్తించి అభ్యాస కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కువ సంఖ్యలో యోగా అభ్యాసాలకు ప్రజలను నమోదుచేసేందుకు



క ృషిచేయాలన్నారు. యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని, అదే విధంగా ప్రశాంతత, ఆధ్యాత్మికచింతన వ ృద్ధిచెందుతాయన్నారు. యోగా డే లో పాల్గొనే వారి పేర్లు నమోదు చేసుకునేందుకు రూపొందించిన యాప్ పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు జిల్లాలోని ఏలూరు నగరం తో పాటు మున్సిపాలిటీల్లో మండలస్ధాయిలో యోగా ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమాలను నిర్వహించాలని యంపిడివోలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పర్యాటక సంబంధిత ప్రదేశాల్లో యోగా ప్రాముఖ్యతపై కార్యక్రమాలు నిర్వహించాలని పర్యాటకశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ద్వారకా తిరుమల హరిత హెటల్ వద్ద ఈనెల 29వ తేదీన, పోలవరం మండలం పట్టిసీమ రివర్ ఇన్ రిసార్ట్ వద్ద జూన్ 5వ తేదీన, జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయస్వామి దేవాలయంలో జూన్ 11వ తేదీన, కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గుంటపల్లి బౌద్ధ గ ృహల వద్ద, జూన్ 18వ తేదీన యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంబంధిత యంపిడివోలు ఈ కార్యక్రమాలను పర్యాటకశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. టెలికానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## కడప మహానాడు ప్రాంగణాన్ని సందర్శించిన జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి మే 22 27,28,29, కడప జిల్లాలో జరిగే మహానాడు కార్యక్రమం ఏర్పాట్లను గురువారం నాడు పర్యవేక్షించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి మరియు ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు , మహానాడుకు వచ్చేటువంటి ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా నియంత్రించాలని ఉన్నతాధికారులతో చర్చించిన భూమేష్ రెడ్డి గారు, అక్కడికి వచ్చిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారిని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి గారిని, మరియు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి గారిని కలిసి అక్కడ పనులలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ (జమ్మలమడుగు)

## మహానంది మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







మహానంది మే 22 పల్లె వెలుగు :- మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో హనుమన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిం చారు. అర్చకులు ఆర్.రఘుకుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామివారికి విశేష పంచామృతా భిషేకం, ఆకుపూజ,వాడమాల పూజ,అర్చన,హారతి పూజలు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తిమ్మాపురం గ్రామంతో పాటు మండలంలోని గ్రామ గ్రామాన హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామివారికి అభిషేకం,ప్రత్యేక పూజలు,నిర్వహించారు. పలు చోట్ల భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. మరియు హనుమజ్జ యంతిని పురస్కరించుకుని మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకము,సింధూరార్చన, సహస్ర తమలపాకులతో అలంకారార్చనలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు వడపప్పు,పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..




ఏలూరుచీఫ్ బ్యూరో,మే,22: పల్లె వెలుగు జిల్లా కేంద్రమైన ఏలూరులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశించిన అనంతరం పరిశీలన రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించాసమన్నారు. ఎప్పటికప్పుడు గొడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

## యోగాంధ్రాను విజయవంతం చేయాలి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం చీఫ్ బ్యూరో మే 22 పల్లె వెలుగు

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా నెలరోజుల ముందు నుంచే యోగపై పలు కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగాంధ్ర 2025కు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి ఆయుష్, మెడికల్, ఎడ్యుకేషన్, రెవిన్యూ సంబంధిత శాఖలతో సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జూన్ 19వ తేదీన నిర్వహించవలసిన యోగాంధ్ర ఏర్పాట్లుపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా క్యాంపులు నిర్వహించాలని తద్వారా ప్రజల జీవన శైలిపై యోగా యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా చేయాలని అన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో యోగా నిర్వాహకులను గుర్తించి వారి చేత పెద్ద ఎత్తున క్యాంపులు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. స్కూలు పునః ప్రారంభించిన అనంతరం పాఠశాలలు కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. యోగా అంశంపై వివిధ రకాల వక ృత్వ పోటీలు పెయింటింగ్, కాంపిటేషన్, స్లోగన్లు, సూర్య నమస్కారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్పోర్ట్స్ పర్సన్స్ తప్పనిసరిగా పాల్గొనాలని వారందరికీ కామన్ డ్రెస్ ఉండేలా ఆయుష్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. జూన్19వ తేదీన సుమారు 5 వేల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. యోగా చేయటంపై ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొనేలా చేయాలని అన్నారు. శాఖల వారీగా నిర్వహించే విధులు గురించి ఆయా శాఖల అధికారులుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పలు సూచనలను ఇచ్చారు.



ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ భీమారావు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై .దోసిరెడ్డి, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డి ఎం మం హెచ్ ఓ జి.గీత బాయి, ఆయుష్ స్పోర్ట్స్ మరియు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యాహక్కు చట్టం అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం...

**విద్యా హక్కు చట్టం అమలు చేయని సంబంధిత విద్యాశాఖ అధికారులను విధులన నుండి తొలగించాలి....**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజర్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ డిమాండ్...**



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 22 విద్యకు చట్టం ప్రకారం 2009 ఈ చట్టం ఆగస్టు 4న చేయబడింది అయితే 2010 ఏప్రిల్ ఒకటిన అమలులోకి వచ్చింది ఈ చట్టం 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత విద్య మరియు నిర్బంధ విద్యను అందించడానికి భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ఏ క్రింద అమలు చేయబడింది. ఈ చట్టంలో ఆరు నుండి 14 సంవత్సరాల పిల్లలందరూ పాఠశాలలో చేరి చదువుకునే అవకాశం కల్పించడం వారికి ఉచిత విద్యను అందించడం పాఠశాలలో చేరని విద్యార్థిని లేదా మధ్యలో చదువు ఆపేసిన పిల్లలను తిరిగి చదువు పాట పట్టించడం విద్యాశాఖ అధికారులు చేసే పనితీరు. ప్రైవేట్ పాఠశాలల్లో 25% బలహీన వర్గాల ప్రజలకు ఉచిత సీట్లను కల్పించే దిశగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నా కూడా ఎక్కడ గాని విద్యాశాఖ అధికారులు ఈ సమాచారాన్ని ప్రజల్లోకి తెలియపరచకపోవడం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది అని వారు విమర్శించారు, అదేవిధంగా విద్య హక్కు చట్టం ప్రకారం 1 కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక పాఠశాల త్రీ కిలోమీటర్ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల ఉండాలని ఈ చట్టం చెపుతుంది అయితే ఇంతవరకు ఈ చట్టం వచ్చి 16 సంవత్సరాల గడుస్తున్నా ఇంతవరకు ఈ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి ఎక్కడైతే సంబంధిత కిలోమీటర్ పరిధిలో లేవు అక్కడ ప్రభుత్వ పాఠశాల నిర్మించడం కానీ ప్రభుత్వ ఉద్యోగాలను కేటాయించడం కానీ చేయలేదు అయితే దీని అర్థం రాష్ట్ర ప్రజలకు చాలా స్పష్టంగా అర్థం అవుతుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించకుండా ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తే ప్రభుత్వ ప్రకారం మేము స్కూల్స్ కట్టాల్సిన అవసరం లేదు ఉద్యోగాలు ఇవ్వాల్సిన అవసరం లేదు అనే నినాదం పైన వ్యవహరిస్తున్నారని చాలా స్పష్టంగా అర్థమవుతుంది, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విద్యాకృతం ప్రకారం సంబంధిత స్కూల్ లను నిర్మించే పోస్టులను కేటాయించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి ఆ విధంగా కాకుండా ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తూ నిబంధనలు లేకుండా ఏ విధంగానైనా ప్రైవేట్ పాఠశాలలు నడుపుకోవచ్చని ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న తీరు చాలా దుర్మార్గం అని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాం అయితే ఇప్పటివరకు విద్యాశాఖ అధికారులు ఇక్కడే గాని విద్య హక్కు చట్టం ప్రకారం నిబంధనలో పాటించకుండా వారి ఇష్టానుసారంగా ఎక్కడబడితే అక్కడ విద్యా వ్యవస్థకు పర్మిషన్ ఇస్తూ ఈరోజు ప్రభుత్వ విద్యను కనుమరుగు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అయ్యా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము ఒకటే కోరుతున్నాం ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రభుత్వ చికిత్సను ప్రోత్సహించకుండా ప్రైవేట్ విద్య ప్రైవేట్ చికిత్సను ప్రోత్సహిస్తూ ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఈ సందర్భంగా మేము కేంద్ర రాష్ట్రమో తినేస్తున్నాం తక్షణమే ఇటువంటి విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి ప్రైవేటు విద్యకు రికగ్నిషన్ రద్దు చేయాలని ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే ప్రైవేటు ప్రైవేటు వైద్యాన్ని నిర్వీర్యం చేయాలని ఈ సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం దీనిపైన జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఇన్చార్జి మినిస్టర్ గారు జిల్లాలోని సంబంధిత ఎమ్మెల్యేలు చర్యలు తీసుకొని ఉచిత విద్యను ఉచిత వైద్యాన్ని అమలు అయ్యే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని ఈ సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాం.....

# సీఎం పర్యటనలో ప్రోటోకాల్ నిబంధనలు తప్పక పాటించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప, చీఫ్ బ్యూరో మే 22 : పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. సికే.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో బహిరంగ సభా స్థలం వద్ద, భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల అమలుపై.. గురువారం జేసీ అదితిసింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మెడికల్ ఎమర్జెన్సీ, ఫైర్, విద్యుత్, పోలీసు, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ పర్యటక రంగానికి ఏపి గమ్యస్థానంగా మారుతుంది.



**రానున్న ఐదేళ్లలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి.**

**ఎన్డీఏ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మహర్దశ.**

**భవిష్యత్తు అంతా పర్యటక రంగానిదే.**

**అతిధి దేవోభవ అనే ప్రాచీన సూక్తి ఏపి రంగానికి నిలువుటద్దంగా నిలబడుతుంది.**

**రాష్ట్ర పర్యాటక, గృహా నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ ...**

భీమవరంచీఫ్ బ్యూరో మే 22పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగంలో ఐదేళ్లలో దేశంలో ఏపిని మొదటి స్థానంలో నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకుని పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా కల్పించి, పలు పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించిందని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా కాళ్ళ మండలం కోపల్లె మంతెన హెరిటేజ్ నందు రాష్ట్ర పర్యాటక, గృహా నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలో హెూం స్టే విధానాన్ని అభివృద్ధి చేస్తూ, పర్యాటకులకు చక్కని అనుభూతి, తియ్యని జ్ఞాపకాలను పదిలం చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1,842 హెూం స్టే యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నాయని, ఒక తిరుపతి లోనే 561 హెూమ్ స్టేలు పనిచేస్తుండటం విశేషం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు పర్యాటకులకు ఆకర్షణగా మారడం, వ్యవసాయ క్షేత్రాలు, పల్లె సంస్కృతి, హస్తకళలకు గల ప్రాధాన్యతను ప్రతిబింబించేలా ఈ విధానం సాగుతోంది అని అన్నారు. ఈ విధానానికి పశ్చిమగోదావరి జిల్లా కోపల్లెలోని మంతెన హెరిటేజ్ హెూం స్టేకు ఆదర్శంగా నిలిచిందని ఇక్కడ వాతావరణం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని అన్నారు. సెర్ప్, మెప్మా మహిళల భాగస్వామ్యంతో దిండి, అరకు ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టులకు శిక్షణ ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా కల్పించడం, మెరుగైన రాయితీలు,ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయం అన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా కల్పించిన 12 వ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పర్యాటక రంగంలోని పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇస్తూ, పర్యాటకానికి మద్దతుగా ఉండే వ్యవస్థలను బలోపేతం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఉప విభాగాలను అభివృద్ధి చేసుకుంటూ పర్యాటక రంగ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసేలా ప్రభుత్వం నూతన పాలసీని రూపొందించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పర్యాటక విధానం ప్రకటించాక ఆతిథ్య రంగంలో ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని, దీనిలో భాగంగానే ఇప్పటికే దాదాపు 18 వేల మందికి ఉపాధి అవకాశాలు 27 ప్రముఖ హెూటళ్లు పనులు ప్రారంభించడం ఆహ్వానించ దగ్గ పరిణామం అన్నారు.ఒకప్పుడు భారతీయుల దృష్టిలో పర్యాటకమంటే తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రాలు మాత్రమే అనుకునే వాళ్ళం అని, ఇప్పుడు చారిత్రక, ప్రకృతిక ప్రదేశాల సందర్శనకు హెూం స్టేకు పర్యాటకులు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. మన రాష్ట్రం ఇటు దేవాలయాలు, పుణ్య క్షేత్రాలతో పాటు చారిత్రక, ప్రకృతి సౌందర్య స్థలాలకు నిలయం అని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల దేవస్థానం, శ్రీకాళహస్తి, శ్రీశైలం కాణిపాకం, విజయవాడ కనకదుర్గ దేవాలయం, సింహాచలం, అంతర్వేది,పుట్టపర్తి లాంటి పుణ్యక్షేత్రాలు, అరకు లోయ, బొర్రా గుహలు, పాపి కొండలు, హార్సిలీ హిల్స్, కొల్లేరు సరస్సు, పులికాట్ సరస్సు లాంటి ప్రకృతిక ప్రదేశాలు, అమరావతి స్తూపం, ధవళేశ్వరం బ్యారేజ్ లాంటి చారిత్రక ప్రదేశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. దేశంలోనే మూడవ అతిపెద్ద సముద్ర తీరం కలిగి ఉండడం రాష్ట్రానికి అదనపు ఆకర్షణ అని బ్లూ ఫాగ్ బీచ్‌గా ఎంపికైన రుషికొండ బీచ్‌తో పాటు, కాకినాడ, సూర్యలంక, మైపాడు, రామాపురం బీచ్‌లకూ బ్లూ ఫాగ్ గుర్తింపు సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పర్యాటకులను మరింత ఆకర్షించేలా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, వెల్‌నెస్, అగ్రిటూరిజంలను కలుపుతూ ప్రభుత్వం టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టులను రూపొందిస్తున్నామని, దీనిలో భాగంగా కృష?నదిపై నీటిలో తేలియాడే రెస్టారెంటు (ఫ్లోటింగు రెస్టారెంటు), విజయవాడలో బెర్మ్ పార్క్, కోనసీమ బ్యాక్ వాటర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ లగ్జరీ హౌస్ బోటులు ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. పోలవరం నుంచి పట్టిసీమ మధ్య తీగల వంతెన, విజయవాడ లోని భవానీ ద్వీపంలో థీమ్ పార్క్, వాటర్ పార్క్ లాంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి అనుమతితో మంత్రివర్గం ఆమోదం తర్వాతే కేటాయింపులు చేసేలా కొత్త విధానం రూపొందించడం జరిగిందన్నారు. రూ 50 కోట్ల కంటే తక్కువ పెట్టుబడులు పెట్టే సంస్థ (ఎంఎస్ఎంఈ) లకు బిడ్డింగు ప్రాతిపదికన భూమి కేటాయింపులు చేస్తామన్నారు. ఈ విధంగా పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం గత పది నెలల వ్యవధిలో కీలక నిర?యాలు తీసుకుందని, పర్యాటకులకు కావాల్సింది భద్రత, పరిశుభ్రత ఈ రెండూ లోపించినప్పుడు ఎంతటి అదుతే సందర్శనీయ స్థలాలు ఉన్నా పర్యాటకులురారని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని వీటితో పాటు పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం తయారుచేయడంపై జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. పర్యావరణం పర్యాటక రంగానికి జీవం అభివృద్ధి కోసం వేస్తున్న అడుగులు జీవావరణాన్ని ధ్వంసం చేయకుండా కూటమి ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటుందిని తెలిపారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాజధాని అమరావతి ప్రాంతాన్ని కూడా చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మక, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం రాష్ట్రానికి మరింత కలిసొచ్చే అంశం మని అన్నారు. పర్యాటక రంగంపై మీడియా విస్తృత ప్రచారం కల్పిస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టూరిజం సహాయ సంచాలకులు ఏ.లాజ్ వంతినాయుడు, మేనేజరు ఏ.రాజ్యలక్ష్మి, కన్సల్టెంటు డి.సాహితి, జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, ఇంచార్చి హౌసింగు పిడి జి.పిచ్చయ్య, ఇఇ యం.శ్రీనివాసరావు, తహాశీల్దారు జి.సుందర్ సింగు, యంపిడివో డా.జి. స్వాతి, మంతెన హెరిటేజ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. మే 22 . పల్లె వెలుగు ):నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఏమ్ఎస్ నగర్ శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం 15 వ వర్షకోత్సవ ఉత్సవంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్లను దర్శనం చేసుకున్నారు.గురువారం నంద్యాల ఎం ఎస్ నగర్ లోని వేంకటేశ్వరస్వామి ఆలయ 15 వార్షికోత్సవ పూజల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎంపీ శబరి కీ ఆలయ మర్యాద లతో స్వాగతం పలికి విశేష పూజలు చేయించి ఆలయ మర్యాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్ రాజు, బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ గంగాధర్, జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, మండలం అధ్యక్షులు సతీష్, నంద్యాల పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, ఎం ఎస్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# సింగిల్ విండో పథకం ద్వారా పరిశ్రమల మంజూరుకు ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించాలి..

**జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**



ఏలూరు,చీఫ్ బ్యూరో : పల్లె వెలుగు జిల్లాలో సింగిల్ విండో కింద పరిశ్రమల స్థాపనకు, ఇతర ప్రోత్సాహకాలు మంజూరు విషయంలో ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రభుత్వ ప్రాధాన్యతను ననుసరించి పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ధరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు సింగిల్ విండో పథకం ద్వారా నిర్దేశించిన సమయంలోగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. సింగిల్ విండో కింద అందిన 84 దరఖాస్తుల్లో ఇప్పటికే 51ధరఖాస్తులు ఆమోదం పొందగా మిగిలిన 33 ధరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 11 పరిశ్రమలకు రూ. 31.42 లక్షలు ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది. భీమడోలు మండలం అంబర్ పేట గ్రామంలోని లిక్సిల్ సిరమిక్ పరిశ్రమ నుంచి జాతీయ రహదారికి సిసి రోడ్డు నిర్మాణానికి సంబంధించి పరిశీలన చేసి నివేదిక అందజేయాలని పంచాయితీరాజ్ ఎస్ఇ ని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంతోపాటు ఫుడ్ ప్రోసెసింగ్ సమావేశాన్ని కలిపి నిర్వహించాలని జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, జిల్లా అగ్నిమాపక అధికారి సిహెచ్. రత్నబాబు, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, డిప్యూటీ ఇనేక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**జూన్ 10 వ తేదీన నంద్యాల లో దివ్యాంగుల కోసం మెడికల్ క్యాంప్**

నంద్యాల ప్రతినిధి. మే 22 .పల్లె వెలుగు: దివ్యాంగుల కోసం జూన్ 10 వ తేదీన నంద్యాల పట్టణంలో ఆధునిక కృత్రిమ పరికరాలు అమర్చే మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయం ఆవరణలో గురువారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు.తమ సమస్యలకు ప్రభుత్వ అధికారుల ద్వారా పరిస్కారం చూపాలని వందలాది మంది అర్జీ దారులు ఎంపీ ఆఫీస్ కు క్యూ కట్టారు. పోలీసు, రెవిన్యూ, తదితర శాఖల ద్వారా తమ అర్జీలకు పరిస్కారం చూపాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరుతూ వినతి పత్రాలు అందించారు. కొన్ని సమస్యలు ఆయా శాఖల అధికారుల దృష్టికీ ఎంపీ ఫోన్ ద్వారా తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు అధికారుల ద్వారా దశల వారిగా పరిస్కారం చూపుతానని ఎంపీ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. మాజీ సైనికులు, వారి పిల్లల చదువుల కోసం కృషి చేస్తానని, దివ్యాంగులకు వారికీ అవసరమైన పరికరాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తామని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. సీనియర్ పాత్రికేయుడు ఎస్ ఆర్ షరీఫ్ కు ఒక కాలు తొలగించడంతో తమకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కోరడంతో మీకు తాను అండగా ఉంటూ మీకు ఆధునిక కృతిమ కాలు ఏర్పాటు చేయించి, మూడు కాళ్ళ బ్యాటరీ స్కూటర్ కూడా ఇప్పిస్తానని షరీఫ్ కు ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం







### -భారతదేశ సంస్కృతి,సాంప్రదాయాన్ని కాపాడుకుందాం -విశ్వ హిందూ పరిషత్

**నంద్యాల ప్రతినిధి. మే 22 . .పల్లె వెలుగు: :**హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ - నంద్యాల వారి ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం గా జరిగిందనినగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని అటువంటి అంజనీ పుత్రుని జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరిగింది.నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి వివేకానంద సర్కిల్ వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీ హనుమాన్ శోభా యాత్ర వేలాది మంది హిందూవులతో వేడుకగా సాగింది. శ్రీ హనుమాన్ శోభయాత్రతో నంద్యాల నాగులకుంట రోడ్డు కాషాయ మయం అయింది. టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ హనుమంతుడి విగ్రహానికి విశేష పూజలు చేసి యాత్ర ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట , చెక్క భజనలతో , హనుమ వేషధారణలతో మరియు దైవ భక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో జరిగింది.బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ మాట్లాడుతూ హైందవ శంఖారావం హిందూ సమాజంలో నింపిన సూర్తికి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొని ఈ శోభాయాత్ర లో నంద్యాల నగర వాసులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.తనికెళ్ళ సత్య రవి

వి.హిం.ప క్షేత్ర కార్యదర్శి,విషు? వర్ధన్ రెడ్డిరాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గన చంద్ర మౌళీశ్వర రెడ్డిజిల్లా అధ్యక్షులువెంకట సుబ్బయ్య , చంద్ర శేఖర్నగర అధ్యక్షులు యోగేంద్ర సరస్వతిశారదా పీఠం , కాకనూరు పోలేపల్లి సందీప్బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.









# శ్రీ హనుమాన్ భక్తురాలును



భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాన్ని కాపాడుకుందాం.
యుద్ధ ధర్మాన్ని పాటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**నంద్యాల ప్రతినిధి. మే 22 . .పల్లె వెలుగు:)**:తాను శ్రీ హనుమాన్ భక్తురాలునని, భారత దేశ సంస ృతి, సాంప్రదాయం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందని, ఇటీవల భారత సైన్యం తీవ్రవాదులపై చేసిన యుద్ధం న్యాయ బద్దంగా ఉందని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుద్ధధర్మాన్ని పాటించారని, పాకిస్తాన్ ప్రజలకు హాని తలపెట్టకుండా, మన పై దాడిచేసి అమాయక పర్యాటకులను చంపిన ఉగ్రవాదులుల శిబిరాలు, ఉగ్రవాదులను మాత్రమే భారత సైన్యం హతమార్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి వివేకానంద సర్కిల్ వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీ హనుమాన్ శోభా యాత్ర వేలాది మంది హిందూవులతో వేడుకగా సాగింది. శ్రీ హనుమాన్ శోభయాత్రతో నంద్యాల నాగులకుంట రోడ్డు కాషాయ మయం అయింది. టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ హనుమంతుడి విగ్రహానికి విశేష పూజలు చేసి యాత్ర ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ తానుశ్రీ ఆంజనేయ స్వామి భక్తురాలునని, నేను ప్రజా ప్రతినిధి అయినా నా ధర్మాన్ని నేను పాటిస్థానన్నారు. పుణ్య భూమి నాదేశం అని, భారతీయుడుగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని, శ్రీరామచంద్రమూర్తి ఆదేశాలతో శ్రీ వీరాంజనేయుడు శ్రీ లంకలోకీ లంకా దహనం చేశారని విన్నాం, ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాం, కారణజన్ముడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.భారతీయులు ఏనాడు యుద్ధం కోరుకోరని, ప్రపంచశాంతినే కోరుకుంటారన్నారు. మన మహిళల సింధూరం తుడిచిన ఉగ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే తగిన బుద్ధి చెప్పడం జరిగిందని, అది భారతీయుల సత్తా, యుద్ధ ధర్మం అని ఆమె వివరించారు. నంద్యాల జిల్లా ప్రజల పై శ్రీ వీరాంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, సకల



దేవతలు మా జిల్లా ప్రజల ను చల్లగా ఉండేలా దీవించాలని ప్రార్ధన చేస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఉత్తర భారత అధ్యక్షులు ధనికెళ్ళ సత్య రవి, దక్షిణ భారత వి హెచ్ పి అధ్యక్షులు విషు? వర్ధన్ రెడ్డి, వై ఎన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాదులు వెదుర్ల రామచంద్ర రావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, స్వామి శివ యోగేంద్ర సరస్వతి, శ్యాం సుందర్ లాల్, శ్రీనివాస్, మారుతీ కుమార్, తదితర హిందూ సంస్థల ప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకే రేషన్ పంపిణీ జరగాలి..!

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్
### జూన్ 1వ తేదీ నుంచి చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



**కడప, చీఫ్ బ్యూరో మే 22 : .పల్లె వెలుగు:** ప్రభుత్వ నిబంధనలకు లోబడి.. రేషన్ సరుకులను వినియోగదారులకు సరఫరా చేయాలని, ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని జేసీ అదితిసింగ్ రేషన్ షాపు డీలర్లకు సూచించారు. జూన్ 1 వ తేదీ నుంచి ప్రజాపంపిణీ విధానము ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువులను ఎఫ్.పి. షాపుల (చౌక దుకాణాల)ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందనే అంశంపై.. గురువారం సాయంత్రం కాలెక్టరేట్ లోని సభా భవన్ లో జిల్లాలోని డీలర్లలతో జేసీ అదితిసింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఇక నుండి ప్రతి నెల 1 వతేదీ నుండి 15 వతేదీ వరకు ప్రతి రోజు ప్రభుత్వం వారు నిర్దేశించిన సమయాల్లో ఉదయము 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఎఫ్.పి. షాపులను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఎఫ్.పి. షాప్ నెం. పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును తప్పని సరిగా డిస్ప్లే చేయాలన్నారు. 65 సంవత్సరాలు పైన బడిన వారికి , దివ్యంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎఫ్.పి. షాపుల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఎంతమందికి సరుకులు సరఫరా చేస్తున్నారు అనే అంశాన్ని.. ప్రతి రేషన్ డీలర్ షాపులో ఫోటోలతో సహా రికార్డ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ.పాస్, వేయింగ్ మిషన్లు కండిషన్ లో ఉంచుకోని కార్డుదారులందరికి ఖచ్చితమైన తూకంతో నిత్యావసర వస్తువు లను పంపిణీ చేసి రశీదును కూడా ఇవ్వాలని సూచించారు. ఎఫ్.పి. షాప్ లను ఒక మినీ మార్ట్ లాగా నిర్వహించేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. తద్వారా డీలర్లకు కొంతమేర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇక మీదట నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందన్న విషయాన్ని కార్డు దారులందరు గమనించాలని, డీలర్లు కూడా ఈ విషయాన్ని ప్రతి కార్డు హోల్డర్ కుటుంబానికి తెలియజేయాలన్నారు. అనంతరం రేషన్ షాపు డీలర్లకు ఎదురయ్యే సమస్యలను జేసీ అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే.. తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జి. చాముండేశ్వరి, డిఎం వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ రెడ్డి చంద్రిక, ఎఫ్.పి. షాపుల డీలర్లు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలోని లోపాలను సరిదిద్దండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. మే 22 . .పల్లె వెలుగు:)**:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో ప్రజా అభిప్రాయ సేకరణపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయ సేకరణలో లోపాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి వాట్సాప్, ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందులో జిల్లాలో ఉన్న దేవాలయాల్లో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసాద నాణ్యతపై ప్రజా అభిప్రాయ సేకరణ సంత ృప్తికరంగా ఉందని కేవలం దైవ దర్శనం విషయంలో అసంత ృప్తిగా ఉన్నట్లు ప్రజలు అభిప్రాయం వెల్లిబుచ్చారన్నారు. అదే విధంగా ఆర్టీసీకి సంబంధించి జిల్లాలో ఏడు డిపోలు, 13 బస్టాండ్లు ఉన్నాయని సంబంధిత ఆర్టీసీ ప్రాంగణాలలో పరిశుభ్రత, ప్రయాణికులకు సరిపడా మరుగుదొడ్లు, బస్సులు సరైన సమయానికి బయలుదేరుతున్నాయా ? అదేవిధంగా గమ్యానికి సరైన సమయానికి చేరుకుంటున్నాయా ? అన్న విషయాలపై ప్రభుత్వం ఆరా తీస్తుందని ఈ మేరకు సంబంధిత డిపో మేనేజర్లు, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం నుండి ప్రతిరోజు 19వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని బస్టాండ్లో సరిపడా టాయిలెట్స్, త్రాగునీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం ను కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఇంటింటి చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే దీపం పథకం క్రింద ఇంటింటికి చేరవే గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇస్తున్నారా లేక ? డెలివరీ బాయ్స్ అధికంగా వసూలు వస్తువులు చేస్తున్నారా ? తదితర అంశాలపై పర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వం రాష్టంలో హెూమ్ స్టే పర్యాటక కేంద్రాలు అభివృద్ధికి కృషి చేస్తుంది

### గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

**భీమవరం: చీఫ్ బ్యూరో మే 22, .పల్లె వెలుగు:** కోపల్లె మంతెన హెరిటేజ్ హెూమ్ స్టే రూమ్ లను, సౌకర్యాలను మీడియా బ ృందంకు స్వయంగా చూపించిన ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్లి ... గురువారం కాళ్ళ మండలం కోపల్లె మంతెన హెరిటేజ్ నందు రాష్ట్ర పర్యాటక, గ ృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా ప్రతినిధులకు కోపల్లె మంతెన హెరిటేజ్ హెూమ్ స్టే వసతులను స్వయంగా చూపించడం జరిగింది. పురాతన కట్టడాలు అయినను అందంగా తీర్చిదిద్ది హెూమ్ స్టే పర్యాటక కేంద్రానికి ఆకర్షణీయంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో హెూం స్టే పర్యాటక కేంద్రాలు అభివ ృద్ధికి క ృషి చేస్తుందని, విస్త ృతంగా ప్రచారం చేసి మీడియా తమ వంతు బాధ్యతను పోషించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో మండువాలోగిళ్ళు, పెద్ద భవంతులు కలిగిన యజమానులు దేశ, విదేశాల్లో ఉంటున్నారని వారికి అవగాహన కల్పించి వారి సమ్మతితోనే హెూం స్టే శ్రీకారం చుట్టామని అన్నారు. హెూమ్ స్టే పర్యటక రంగాన్ని అభివ ృద్ధి చేస్తే రాష్ట్రానికి ఆదాయంతో పాటు, యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని మీడియా మిత్రులు మనస్సు పెట్టి విస్త ృత ప్రచారం చేయాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు



టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టూరిజం సహాయ సంచాలకులు ఏ.లాజ్ వంతినాయుడు, మేనేజరు ఏ.రాజ్యలక్ష్మి, కన్సల్టెంటు డి.సాహితి, జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు,ఇంచార్చి హౌసింగు పిడి జి.పిచ్చయ్య, హెూమ్ స్టే నిర్వాహకులు, పాత్రికేయుల బ ృందం, తదితరులు పాల్గొన్నారు.





# యోగాకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి

**-ప్రతి మండలంలో 200 మంది యోగ శిక్షకులుగా శిక్షణ ఇవ్వాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 22 .పల్లె వెలుగు:మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో యోగ ఆంధ్రా - 2025 కార్యక్రమాలపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వీడియో కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ధైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించింది అన్నారు. 2014లో ఐకారాజ్య సమితి అసెంబ్లీలో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు. ఈ సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేది నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ ప్రారంభ వేడుకను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా నుండి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు మిగతా వారికి శిక్షణా ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పట్టణాల్లో జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో యోగా నేపథ్యానికి సంబంధించి ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు.అదే విధంగా 4 పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని...అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదిన, జూన్ 7వ తేదీన మహానంది దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెల్లుం గుహల వద్ద, జూన్ 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 16వ తేదీన 5వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని



మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ఈ 26వ తేది నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో యోగ ఫర్ ఆల్ కాన్సెప్ట్ పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జూన్ 2వ తేది నుండి 7వ తేది వరకు మండల స్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవారు జిల్లా స్థాయిలో జూన్ 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025 కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.

## ఐఎఫ్ఎస్ కు ఎంపికైన దీక్షిత్ ను సన్మానించిన జడ్పిటిసి అనంతరాజు



అమరాపురం పల్లె వెలుగు మే 22: మండల కేంద్రంలోని అమరాపురం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు ఈశ్వరప్ప కుమారుడు దీక్షిత్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఐఎఫ్ఎస్ కు ఎంపికైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న వైకాపా నాయకుడు రొల్ల జడ్పిటిసి సభ్యులు అనంతరాజు దీక్షిత్ కు మరియు తల్లిదండ్రులు పద్మ ఈశ్వరప్ప లకు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఆల్ ఇండియా 30 వ ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉందని గురువారం సాయంత్రం వారి స్వరం గ ృహం కు వెళ్లి దీక్షిత్ విజయం ప్రతిభ యువతకు సూార్తిదాయకం అని కొనియాడారు. ప్రతిభతో కష్టపడితే ఏమైనా సాధించవచ్చు అని దీక్షిత్ నిరూపించారని అన్నారు. అతనికి అతనిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్, వైకాపా ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉప్పర్లపల్లి శివన్న, సర్పంచ్ గోవిందప్ప, ఎంపీటీసీ నాగభూషణం, పూల మార్కెట్ రంగనాథ, మల్లికార్జున, గాలి దానే గౌడ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు: ఎంపీడీవో రామారావు



అమరాపురం పల్లె వెలుగు మే 22: మండల అన్ని పంచాయితీ కేంద్రాలలోని ప్రజలను, నాయకులను అనుసంధానం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు మన రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర పేరిట ప్రత్యేక కార్యక్రమాలు ఈ నెల 22 వ తేదీ నుండి జూన్ నెల 21 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 6:00 నుండి 7:30ల వరకు మన గ్రామ పంచాయతీ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం వారు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మండలంలోని అందరూ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు, వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు , మహిళా సంఘాల సభ్యులు, రేషన్ షాప్ డీలర్లు, తదితరులు అందరూ పైన పేర్కొన్న లింక్ ను వినియోగించి యోగాంధ్ర రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఎంపీడీవో రామారావు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మీ మీ ఆధార్ కార్డు నెంబర్, ఇంటి నెంబర్, మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# వైభవంగా జరుపుకున్న హనుమాన్ జయంతి



నందవరం పల్లె వెలుగు మే 22 నందవరం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది ఉదయం నుంచి హనుమంతునకు అభిషేకాలు ఆకు పూజలు అర్చనలు చేయించి అన్నదానాలు కార్యక్రమం చేశారు వివిధ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ హనుమాన్ జయంతి, లేదా హనుమాన్ జన్మోత్సవం, రామాయణంలోని ప్రధాన పాత్రలలో ఒకరైన హనుమంతుడి జన్మదినాన్ని స్మరించుకోవడానికి జరుపుకునే పవిత్రమైన హిందూ పండుగ. ఆయన అచంచలమైన భక్తి, ధైర్యం మరియు బలానికి ప్రసిద్ధి చెందాడు. ఈ రోజు హిందూ చాంద్రమాన మాసం చైత్ర పౌర?మి రోజున (పూరి?మ) వస్తుంది, ఇది సాధారణంగా గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి లేదా ఏప్రిల్‌లో జరుగుతుంది. ఈ సంవత్సరం, ఈ పండుగను మంగళవారం, ఏప్రిల్ 23న జరుపుకుంటారు. హనుమంతుడు నిస్వార్థ సేవ, భక్తి మరియు విధేయతకు చిహ్నంగా గౌరవించబడ్డాడు.

**హనుమాన్ జయంతి ప్రాముఖ్యత** ఈ పండుగ హనుమంతుడు మూర్తీభవించిన దైవిక లక్షణాలను జరుపుకుంటుంది. హనుమాన్ జయంతి ఆధ్యాత్మిక చింతన మరియు ఆత్మపరిశీలనకు కూడా ఒక సమయం, ఎందుకంటే భక్తులు తమ జీవితాల్లో హనుమంతుడి సద్గుణాలను అనుకరించాలని కోరుకుంటారు. అడ్డంకులను అధిగమించి ఆధ్యాత్మిక వ ృద్ధిని సాధించడంలో భక్తి, వినయం మరియు నిస్వార్థత యొక్క శక్తిని ఇది గుర్తు చేస్తుంది.హిందూ దేవుడు విషు?వు యొక్క ఏడవ అవతారమైన శ్రీరాముడిని కలుసుకున్నప్పుడు హనుమంతుడి జీవితం ఒక ముఖ్యమైన మలుపు తీసుకుంది. హనుమంతుడు రామునికి గొప్ప భక్తుడిగా మారాడు మరియు రాక్షస రాజు రావణుడి బారి నుండి రాముడి ప్రియమైన భార్య సీతను రక్షించే తపనలో



కీలక పాత్ర పోషించాడు. తన అచంచల భక్తి మరియు అసమాన ధైర్యంతో, హనుమంతుడు రావణుడి దళాలతో జరిగిన యుద్ధంలో శ్రీరాముడు మరియు అతని మిత్రులకు సహాయం చేశాడు. యుద్ధంలో తీవ్రంగా గాయపడిన శ్రీరాముడి సోదరుడు లక్ష్మణుడి ప్రాణాలను కాపాడే మూలికను తిరిగి పొందడానికి ఒక పర్వతాన్ని ఒంటరిగా మోసుకెళ్లడం ద్వారా తన అపారమైన శక్తిని ప్రదర్శించాడు.

## సీఎంచంద్రబాబు చిత్రపటానికి రేషన్ డీలర్ల పాలాభిషేకం




మే 22 పల్లె వెలుగు రాష్ట్రవ్యాప్తంగా ఎండియు వాహనాలను తొలగించి రేషన్ డీలర్ వ్యవస్థను పునరుద్ధరిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నిర?యం తీసుకోవడం పట్ల ఆళ్లగడ్డ రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా గురువారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రేషన్ డీలర్లు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మజీద్, బైసన్ ప్రసాద్, జక్కా క ృష?మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 22 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని జి. జంబులదిన్నె గ్రామంలో వెలసిన శ్రీ బాలాంజనేయ స్వామి వారికి గురువారం హనుమజ్జయంతి పర్వదిన సందరరేగా వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు క్రిష్టిపాటి సురేష్ శర్మ, పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, మన్య సూక్త పారాయణం, పురుష సూక్త పూజలను, సింధూర పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో నాణ్యమైన ప్రత్తి విత్తనాల సరఫరా ప్రభుత్వ బాధ్యతగా ప్రకటించాలి

**నకిలీ విత్తనాల నిర్మూలనకు వ్యవసాయ చెక్ పోస్టుల ఏర్పాటు తక్షణం అవసరం**

**గడ్డం లక్ష్మినారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం**

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు మే 22 రాష్ట్రంలో ఖరీఫ్ సాగు సీజన్ ప్రారంభమయ్యే సంకేతాల మధ్య, పత్తి సాగు విస్త ృతంగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా చేయడం ప్రభుత్వం యొక్క విధిగా మారిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ. "రాష్ట్రవ్యాప్తంగా రైతులు పత్తి సాగుపై ద ృష్టి కేంద్రీకరిస్తుండగా, మార్కెట్‌లో నకిలీ విత్తనాల ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రభుత్వమే కార్యాచరణ రూపొందించాలి. నాణ్యమైన విత్తనాల సరఫరా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ద్వారానే జరగాలన్నది మా డిమాండ్. విత్తనాల సరఫరా ప్రాంతాల్లో వ్యవసాయ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి. విత్తన నాణ్యతపై స్థానిక వ్యవసాయ అధికారులచే నిరంతర తనిఖీలు చేపట్టాలి" అని అన్నారు. విత్తన విక్రయాలు ఎంఆర్పీకి మించి జరగకుండా తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక పర్యవేక్షణ అమలు చేయాలని గడ్డం నారాయణ రెడ్డి సూచించారు. అదే విధంగా ఖరీఫ్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు, రసాయనిక మందులు తదితర వ్యవసాయ ఇన్‌పుట్స్ కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తగినంత ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అంశాల్లో ప్రభుత్వ




నిర్లక్ష్యం కొనసాగితే రైతులు, రైతు సంఘాలతో కలసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాంతియుతంగా, చట్టబద్ధంగా ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. రైతుల హక్కుల కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గడ్డం నారాయణ రెడ్డి స్పష్టం చేశారు

## పరీక్ష కేంద్రాల వద్ద జామర్లు తప్పనిసరి: జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




అనంతపురం అర్బన్ మే 22 పల్లె వెలుగు ప్రతినిధి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు జిల్లా అబ్జర్వర్గా ఎన్.యువరాజ్ను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని ఎస్పీకి ఆదేశించారు. అన్ని కేంద్రాల వద్ద జామర్లు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల్లోని తరగతి గదుల్లో పవర్ పాయింట్ పనిచేసేలా చూడాలన్నారు.

## గతంలో ఏ ప్రధానీ ఇంతలా అబద్ధాలాడలేదు: ప్రశాంత్ భూషణ్



పల్లె వెలుగు ప్రతినిధి మే 22 యూనిట్ విద్యుత్ సరఫరా ధరను రూ.11 నుంచి రూ.1కి తాను తగ్గించినట్లు ప్రధాని మోదీ కానీ చెప్పుకొన్నారు. వాస్తవమేంటంటే-కేవలం ఒకే ఒక్క ఏడా దిలో (2021 నుంచి 2022 వరకు) అదానీ నుంచి యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను రూ.2.83 నుంచి రూ.8.83కి గుజరాత్ పెంచింది. ఇంత దారుణంగా అబద్ధాలాడే ప్రధాని భారత్కు మునుపెన్నడూ లేరు.

## కోవిడ్ -19 వ్యాప్తి.. ఏపీ ప్రభుత్వం కీలక సూచనలు



విజయవాడ మే 22 పల్లె వెలుగు కరోనా మహమ్మారి మరోసారి దేశవ్యాప్తంగా విజ్రంభిస్తోంది. దీంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమై కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో కీలక సూచనలు చేసింది. ప్రజలు గుంపులుగా ఉండొద్దని, రద్దీ ఉన్న ఏరియాల్లో మాస్కులు ధరించాలని తెలిపింది. రైల్వే స్టేషన్లు, బస్టాండ్స్, ఎయిర్ పోర్టుల్లో కోవిడ్-19 నియమాలను పాటించాలని వెల్లడించింది. 60 ఏండ్లు దాటిన వారు ఇళ్లలోనే ఉండాలని పేర్కొంది. దగ్గు లేదా తుమ్ములు వచ్చినప్పుడు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించింది.

## వైఎస్సార్ లాగా జగన్ ఆ మాట ఎందుకు చెప్పలేకపోతున్నారు?: షర్మిల

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మద్యం కేసులో తాను నిర్దోషినని చెబుతున్న జగన్, తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి గారిలా 'తప్పుంటే ఉరితీయండి' అని ధైర్యంగా ఎందుకు ప్రకటించడం లేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పలేని పరిస్థితిలోనే జగన్ ఉన్నారని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం విధానానికి సంబంధించి వస్తున్న ఆరోపణలపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ, తాను ఏ తప్పూ చేయలేదని అంటున్నారని షర్మిల గుర్తుచేశారు. "మీరు నిజంగా నిర్దోషి అయితే, మీ తండ్రి రాజశేఖరరెడ్డి గారిలా 'నా తప్పుంటే నన్ను ఉరితీయండి' అని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఏ విచారణకైనా సిద్ధమని, సీబీఐతోనా లేక సిట్టింగ్ జడ్జితోనా దర్యాప్తు చేయించుకోమని మీరు ఎందుకు ధైర్యంగా చెప్పడం లేదు?" అని షర్మిల నిలదీశారు. అసెంబ్లీ వేదికగా రికార్డుల్లో ఈ విషయాన్ని చెప్పాలని, అలా చెప్పలేకపోవడమే ఆయన తప్పుచేశారనడానికి నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణులకు పురస్కారాలు: డి హెచ్ పి ఎస్ హనుమంతు

అమరాపురం పల్లె వెలుగు మే 22: మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యా అధికారి కార్యాలయం నందు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభ పురస్కారాలు ప్రధాన ఉత్సవ కార్యక్రమం ఏర్పాటుపై మండల విద్యాధికారి రాఘవయ్యకు డి హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు హనుమంతు ఆహ్వానం పలికారు. వారు మాట్లాడుతూ 2024/25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభాపురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి మండలంలో వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చదువుకుని 10 వ తరగతి, మరియు ఇంటర్ లలో మొదటి మూడు (1.2.3.)స్థానాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, విద్యార్థిని, విద్యార్థులకు సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంను డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ఆధ్వర్యంలో తేది జూన్ -9-2025 న మడకశిర పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీమంత్రి డాక్టర్ ఎన్ రఘువీరా రెడ్డి మరియు అధిజాంభవ పీఠాధిపతి ఓంకార స్వామి ల చేతుల మీదుగా అవార్డులను అందించడం జరుగుతుందని, కావున గురువారం అమరాపురం మండలం కేంద్రంలో ఎంఇఓ రాఘవయ్య, అమరాపురం మండల దళిత నాయకులు ఏ నారాయణప్ప ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వారికి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా కార్యక్రమానికి విచ్చేసి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు మనసార దీవించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులు గా కొంకల్లు ఆధిజాంభవ మఠం పీఠాధిపతి శ్రీ ఓంకార స్వామివారు, మాజీ శాసన సభ్యులు కే సుధాకర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు మడకశిర నియోజక వర్గంలో ఉన్న 5 మండలాల విద్యాశాఖ (ఎంఈఓ) అధికారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సీనియర్ జర్నలిస్టు తిమ్మప్ప, వీరాపురం సురేష్, ముస్లిం మైనార్టీ నాయకులు ఇదాయతుల్ల, ఆటో తిప్పయ్య, పేలుబండ ప్రసాద్, నాగోనిపల్లి శివ, హల్కురు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోళ్ల చేసిన ధానాన్ని వేగంగా తరలించాలి





**కల్వల, తాళ్లపూసపల్లి కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి.**

**కేసముద్రం, మే 22 పల్లె వెలుగు:** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలం లోని కల్వల, తాళ్లపూసపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలం లోని కల్వల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, రైతులు అప్రమత్తంగా ఉన్నారని, ఈ కేంద్రంలో కేవలం 500 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, రెండు రోజులలో పూర్తి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తామన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ద ృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి, రవాణా సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత సిబ్బంది, హమాలీలు, రవాణా తదితర సదుపాయాలపై కలెక్టర్ నిరంతరం టెలి కానొరేన్సులు, సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నారని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట ఏఎంసి చైర్మన్ సంజీవరెడ్డి, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై డిఎం క ృష?వేణి, స్థానిక తహశీల్దార్ వివేక్, డిటి ఎర్రయ్య తదితరులు కలిసి రైతులతో మాట్లాడారు. అప్పటికప్పుడే సంబంధిత లారీ కాంట్రాక్టర్స్ రైస్ మిల్లర్స్ తో టెలిఫోన్ లో మాట్లాడి తగు సూచనలు జారీ చేసి హమాలీలతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్, స్థానిక తహశీల్దారులకు,

కేంద్రాల నిర్వాహకులకు తెలియజేయాలని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం రవాణా పై ఉందని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ముందస్తు ప్రణాళికలతో జిల్లాలో ఇప్పటికే 90 శాతం దాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు, వారం రోజుల లోపు మిగతా లక్ష్యాలను పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు.

## కాళేశ్వరంపై కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల కుట్ర :

### ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ..




**ములుగు జిల్లా ప్రతినిధి మే 22 పల్లె వెలుగు** తెలంగాణ ప్రజల జలప్రదాయని తెలంగాణ రైతాంగానికి ఒక దైవమైనటువంటి కాలేశ్వరం ప్రాజెక్టు పట్ల కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలిసి చేస్తున్నటువంటి కుట్రలకు తెరదించేటువంటి కాలేశ్వరం సమగ్ర నివేదిక తెలంగాణ రైతుల ముందు బీఆర్ఎస్ పార్టీ పెడతాఉన్నది దీన్ని సమగ్రంగా ప్రతి నిషా?తులు చదువుకున్న మేధావులు విజ్ఞావంతులు విద్యావేత్తలు అదేవిధంగా సమాజ హితం కోరే తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన అన్ని వర్గాల ప్రజలు కాలేశ్వరం సమగ్ర నివేదికను ముఖ్యంగా చదివి అన్ని విషయాలు అర్థం చేసుకోవాలని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విజ్ఞప్తి చేస్తున్నాను ముఖ్యంగా ఒక పిల్లర్ కు తీవ్ర నష్టం జరిగితే మరొక రెండు పిల్లర్లకు పగుళ్లు తేలితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై దుష్పర్చారం సరికాదని అలాంటి దుష్ప్రచారాన్ని మానుకోవాలని లేనిచో రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని లక్ష్మణ్ బాబు అన్నారు ..

## ఎంపీడీవోల బదిలీలకు ప్రభుత్వం ఆమోదం.. ఆ ఫైల్ పై సంతకం చేసిన మంత్రి సీతక్క..



**హైదరాబాద్ సచివాలయం ( పల్లె వెలుగు మీ 22** లోక్‌సభ ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఎంపీడీవోలకు ఊరట లభించింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫిబ్రవరి 2024 లో బదిలీ అయిన 350 మందికి పైగా ఎంపీడీవోల బదిలీలను చేపట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖ నిర?యించింది. ఎంపీడీవోలను బదిలీ చేస్తూ గురువారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఫైల్ పై సంతకం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తమను తిరిగి బదిలీ చేయాలని పలుమార్లు వినతులు చేసిన ఎంపీడీఓల అభ్యర్థనలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎంపీడీవోలు మంత్రి సీతక్కను పలు దఫాలు కలిసి విజ్ఞప్తులు చేయగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. అయితే, ఎంపీడీవోలను వారి సొంత నియోజకవర్గాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని మంత్రి సీతక్క నిర?యించారు. సంబంధిత ఫైల్‌పై మంత్రి ఆమోదం తెలపగా, ముఖ్యమంత్రి సంతకం చేసిన అనంతరం బదిలీల ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. ఈ నిర?యంతో ఎన్నో నెలలుగా ఎదురుచూస్తున్న ఎంపీడీవోలకు ఊరట లభించిందని పలువురు ఎంపీడీఓలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# రైతులకు న్యాయం చేయాలని సిపిఎం, ఏఐకేఎస్ రాస్తారోకో





**డిటి హామీతో రాస్తారోకో విరమణ.**

**కేసముద్రం, మే 22(పల్లె వెలుగు):** అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొని, మిల్లులకు తరలించి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ముందు రైతులు, హమాలీలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. కల్వల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం, సిపిఎం మండల కమిటీ నాయకులు సందర్శించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్నలు మాట్లాడుతూ గత పది రోజుల నుండి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఖాళీ సంచులు ఇచ్చి, దాన్యం కాంటాలు చేయించాలని, మిల్లులు, గోదాములకు ఎగుమతి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలుమార్లు ప్రభుత్వ అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లినా, అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల, అకాల వర్షం పడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కొనుగోలు కేంద్రానికి రావాలని, ధాన్యం నింపడానికి బస్తాలు ఇచ్చి, తరుగు తీయకుండా, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా, కాంటాలు పెట్టించి, తక్షణమే గోదాములు, మిల్లులకు ఎగుమతి చేయించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు సిబ్బందితో వచ్చి డిప్యూటీ తహశీల్దార్ తో ఫోన్ చేసి పిలిపించారు. డిటి రైతులందరికీ 5000 బస్తాలు తక్షణమే ఇస్తామని, కాంటాలు అయిన బస్తాలు లారీలు పెట్టి గోదాములకు తరలిస్తామని, మిగతా ధాన్యం కూడా త్వర త్వరగా కాంటాలు పెట్టిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, సహాయ కార్యదర్శి చంద వెంకన్న, సిపిఎం మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు, తాడబోయిన శ్రీశైలం, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు, సుంకరి వెంకన్న, కొడకండ్ల సత్తిరెడ్డి, ఒంటెల వెంకట్ రెడ్డి, నలమాస శ్రీను, మేక వెంకన్న, మేక శ్రీను, కుదురుపాక నాగేశ్వర్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 23వ తేదీన ఏలూరు రానున్న రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు..



**ఏలూరు,చీఫ్ బ్యూరో మే, 22 : పల్లె వెలుగు** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మర్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివ ృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈనెల 23వ తేదీ శు క్రవారం ఉదయం 11.00 గంటలకు ఏలూరు కలెక్టరేట్ కు చేరుకుంటారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉద్యానవన ప్రత్యేక కార్యదర్శి, జిల్లా కలెక్టర్, కోకో రైతులు, ప్రజా ప్రతినిధులు, కోకో కంపెనీ ప్రతినిధులతో సమావేశ మవుతారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు ఏలూరు నుండి బయలుదేరి విజయవాడ వెళతారు

## ఆళ్లగడ్డలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 22 పల్లె వెలుగు** అభయ అభ యా%శీ%జనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు బాలసుబ్రమణ్య శర్మ శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు దర్శించుకున్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. పట్టణ ఎస్ఐ జయప్ప పోలీస్ సిబ్బంది స్వామివారిని దర్శించుకున్నారు అర్చకులుప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఉద్యాన పంటల క్షేత్ర సందర్శన







**డి. సంజీవ రావు**
**జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి.**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) మే 22 :** గురువారం కె. ఎన్ . బయోసైన్సెస్ కంపని ఆయిల్ పామ్ సర్సరీ జవహార్ నగర్ లోని తనిఖీ చేయడం జరిగినది. 2025–26 సంవత్సరమునకు జిల్లాకు మూడు వేల ఎకరాల్లో అయిల్ పామ్ మొక్కలను సాగు చెయ్యాలని లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వము నిర?యించింది. దీనికి అనుగుణంగ బయోసైన్సెస్ ఆయిల్ పామ్ నర్సరీ? వారు అయిల్ పామ్ మోక్కలను పెంచడం జరుగుతుంది. నాణ్యమైన మొలుక్కలను రైతులకు సకాలంలో అందించాలని అంబల్ ఆయిల్ పామ్ నర్సరీ మేనెజర్ హేమంత కుమార్ రెడ్డి ని ఆదేశించడం జరిగినది. మొక్కల పెరుగుదల, సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు సక్రమంగా నిర్వహించాలని తెలుపుతూ సమీప ఉద్యన అధికారికి అందుబాటులో ఉండాలని అనుమతి లేకుండా బయటా వ్యక్తులకు మొక్కలను అమ్మరాదని తెల్పడం జరిగినది.

**జవహర్ నగర్ లో స్ప్రింకలర్స్ యూనిట్ల తనిఖీ** గత 3-4 సంవత్సరాలుగా పెండింగులో ఉన్న స్ప్రింకలర్స్ ఉద్యాన శాఖ రైతులకు సరఫరా చేయగా రైతులకు వాటి నిర్వాహణగురించి, సరిగ్గా వాడికం ద జరిగే విషము తనిఖీ చేయడం జరిగినది. రైతులు తను పొలాల్లో వాడుతున్నాట్లు తేలినది.

**మూడు ఆయిల్ ఫామ్ తోటల సందర్శన..**
వెంకటాపూర్ గ్రామ శివారులో 1,వ 2.వ 4వ, సంవత్సరము నమస్సు గల అయిల్ పామ్ తోటలను సందర్శించడం జరిగినది. అయిల్ పామ్ పంటల మధ్య అన్ని రకాల కూరగాములను, పప్పుదినుసు పంటలను, పశుగ్రాసాలను అంతర పంటలుగా పండించుకోవడానికి వీలు ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి తెలిపారు

## టీడీపీ ఎమ్మెల్యేలపై పోలీసులకు ఫిర్యాదు

**అనంతపురం అర్బన్ మే 22పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం జడ్పీ కార్యాలయంలో జగన్ ఫొటో వివాదం పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఛైర్పర్సన్ గిరిజమ్మ అనుమతి లేకుండానే టీడీపీ ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎం. ఎస్. రాజు, దగ్గుపాటి ప్రసాద్ దౌర్జన్యంగా ఆమె కార్యాలయంలోకి వెళ్లారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ టూ టౌన్ పీఎస్లో ఫిర్యాదు చేశారు. బీసీ మహిళను అవమానించడంతోపాటు ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఎన్నో కుంభకోణాలు చూశాం... ఇది ఎవరూ నమ్మలేని భయంకరమైన స్కామ్

మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ప్రభుత్వ నిధులను కొల్లగొట్టేందుకు కొందరు అధికారులు, సిబ్బంది అడ్డదారులు తొక్కారు. పాముకాటు, నీట మునక వంటి ప్రక ృతి వైపరీత్యాల మ ృతుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని దక్కించుకునేందుకు ఏకంగా చనిపోయిన వారిని మళ్లీ మళ్లీ చంపేశారు. ఈ 'పాముకాటు కుంభకోణం' ద్వారా సుమారు రూ.11.26 కోట్లు దుర్వినియోగం అయినట్లు రెవెన్యూ మరియు అకౌంట్స్ విభాగం దర్యాప్తులో వెలుగుచూసింది. ఈ అక్రమాలకు పాల్పడిన 37 మందిని నిందితులుగా గుర్తించగా, ఇప్పటికే 20 మందిని అరెస్టు చేశారు.వివరాల్లోకి వెళితే... సియోని జిల్లాలో జరిగిన ఈ భారీ స్కామ్‌లో అక్రమార్కుల తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. ఉదాహరణకు, ద్వారకా బాయి అనే మహిళ పాముకాటుతో మరణించగా, ఆమె పేరు మీద ఏకంగా 29 సార్లు మరణించినట్లు రికార్డులు స ృష్టించారు. ప్రతిసారి రూ. 4 లక్షల చొప్పున ప్రభుత్వ సహాయాన్ని కాజేశారు. ఈ ఒక్క మహిళ పేరు మీదే రూ. 1 కోటి 16 లక్షలు కొల్లగొట్టడం గమనార్హం. ఇదే తరహాలో, శ్రీరామ్ అనే వ్యక్తి 28 సార్లు మరణించినట్లు నకిలీ పత్రాలు సమర్పించి నిధులు దండుకున్నారు. ఇలా వాస్తవంగా 47 మంది మరణిస్తే, వారి పేర్లతో పాటు ఇతరుల పేర్లతో కలిపి మొత్తం 280 సార్లు మరణించినట్లు చూపించి కోట్ల రూపాయలు స్వాహా చేశారు. ఈ నిధుల దుర్వినియోగం 2019 నుంచి 2022 మధ్య కాలంలో జరిగినట్లు అధికారులు గుర్తించారు. నవంబర్ 2022లో నిర్వహించిన రెవెన్యూ ఆడిట్‌లో ఈ భారీ కుంభకోణం బయటపడింది. పాముకాటు, నీటిలో మునిగి మరణించడం, పిడుగుపాటు వంటి ఘటనలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుండగా, దీనిని ఆసరాగా చేసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డారు.

"దర్యాప్తులో మొత్తం రూ.11 కోట్ల 26 లక్షలు దుర్వినియోగం అయినట్లు, ఈ మొత్తాన్ని 47 మంది ఖాతాలకు బదిలీ చేసినట్లు కనుగొన్నాం. నకిలీ పత్రాలను ఉపయోగించి ఎవరి పేర్లపై ఈ మొత్తాలు పొందారో, వారు నిజంగా బతికి ఉన్నారా లేదా చనిపోయారా అనే విషయం కూడా స్పష్టంగా తెలియడం లేదు. పోస్టుమార్టం నివేదికలు, మరణ ధ ృవీకరణ పత్రాలు ఎన్నిసార్లు అడిగినా ఇవ్వలేదు" అని ట్రెజరీ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ అధికారి రోహిత్ సింగ్ కౌశల్ తెలిపారు. ఈ వ్యవహారంపై సియోని కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు ఆయన వివరించారు.

# ధాన్యం కొనుగోలు ఆలస్యంతో రైతుల కంట కన్నీరు

**వరి ధాన్యం వర్షార్పణం**
**అకాల వర్షాలతో రైతులు ఆగమాగం**
**కల్లాలలోని తడిసి ముద్దయిన వరి ధాన్యం**
**కొనుగోలు ఆలస్యంతో కొన్నిచోట్ల తడిసి మొలకెత్తిన వరి ధాన్యం**
**ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న రైతులు...**

**ములుగు జిల్లా బ్యూరో : మే 22( పల్లె వెలుగు** : అకాల వర్షాలు, వడగండ్లు రైతులకు కడగండ్లుమిగులుస్తున్నాయి...వరుసగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిచి ముద్దవుతుండడంతో రైతన్న కంట కన్నీరు పెట్టుకుంటున్నాడు. ...బంగాళాఖాతంలో అల్పపీడనం, ఉపరితల ఆవర్తనంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆగమైపోతున్నారు...వర్షాల వల్ల ధాన్యం కుప్పలు తడిచిపోతుం డడం,కొన్ని చోట్ల వరిధాన్యం తడిచి మొలకెత్తుతుం డడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు... మరోవైపు ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుండడంతోరైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు....



**వర్షం ... రైతు నష్టం** గడిచిన 20 రోజులుగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలను సివిల్ సప్లై అధికారులు పట్టించుకోకపోగా, ధాన్యాన్ని కాపాడేందుకు కనీస చర్యలు చేపట్టలేదు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయి నష్టం వస్తుందని తెలిసినా నెమ్మదిగా ధాన్యం కొనుగోళ్లు చేశారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం ధాన్యంపై కప్పేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేకపోవడం తో రైతులు ఆవేదన చెందుతు న్నారు.. కొన్నిచోట్ల టార్పాలిన్ షీట్ లు అందుబాటులో ఉన్న అధికారులు ఇవ్వక పోవడంతో తమ ధాన్యం తడిచిందని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు... ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాలు చెరువులను తలపిస్తున్నాయి. ధాన్యం వరదలో కొట్టుకు పోతుంటే.. వాటిని కాపాడు కునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యానికి ధాన్యం కొనుగోళ్ల లెక్కలే ఉదాహరణగా నిలుస్తున్నాయి.. ఈ యాసంగిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 130 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి స్వయంగా వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ వరకు కేవలం 55.97 లక్షల టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. అంటే మొత్తం ధాన్యంలో ఇది సగం మాత్రమే. మార్చి 20వ తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభించినట్టు చెప్పిన సివిల్ సైప్లై అధికారులు రెండు నెలలు గడుస్తున్నా సగం కూడా కొనలేదు. అకాల వర్షాల అంచనా నేపథ్యంలో ధాన్యం కొనుగోలు చేయండంటూ రైతులు కోరినా అధికారులు కాంట పెట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. నెలల పాటు కొనుగోలు కేంద్రాల్లోనే మూలిగిన ధాన్యం చివరికి వర్షార్పణం అవుతున్నది. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, లారీలు, వేయింగ్ మిషన్లు, తేమ చూసేందుకు మాయిశ్చర్ మీటర్లు



అందుబాటులో లేకపోవడం కూడా కొనుగోళ్ల ఆలస్యానికి కారణంగా తెలుస్తున్నది. మరోవైపు కొర్రీలు పెడుతూ ధాన్యం కొనకపోవడంతో రైతాంగం కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాయాల్సి వచ్చింది. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం.. చెల్లింపులో మాత్రం జాప్యం చేస్తున్నది. ఈ సీజన్లో ఇప్పటి వరకు 2.87 లక్షల మంది రైతుల నుంచి 18.47 లక్షల టన్నుల సన్న ధాన్యం సేకరించింది. ఇందుకు గానూ రైతులకు బోనస్ కింద రూ.923.40 కోట్లు చెల్లించాల్సి ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రకుట్ర కేసు నిందితులకు పోలీసు కస్టడీ

**ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రకుట్ర కేసులో ఇద్దరు అరెస్ట్**
**సిరాజ్, సమీర్‌లను వారం రోజుల పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు**
**విజయనగరం సమీపంలో పేలుళ్లకు నిందితుల ప్రణాళిక**
**ఆన్‌లైన్‌లో పేలుడు పదార్థాలు సేకరించినట్లు ఆరోపణ**
**విదేశీ హ్యాండ్లర్‌తో సోషల్ మీడియా ద్వారా సంప్రదింపులు**
**ఎన్ఐఏ కూడా దర్యాప్తు ముమ్మరం**



ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఉగ్రకుట్ర ఆరోపణల కేసుకు సంబంధించి అరెస్టయిన ఇద్దరు నిందితులను వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ విజయనగరం జిల్లా కోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు నిందితులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఏడు రోజుల కస్టడీకి అనుమతించారు. ప్రస్తుతం విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఉన్న సిరాజ్-ఉర్-రెహ్మాన్, సయ్యద్ సమీర్‌లను పోలీసులు తమ అదుపులోకి తీసుకుని రానున్న వారం రోజులు విచారించనున్నారు. పేలుళ్లకు సంబంధించిన కుట్రపై మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. విజయనగరంలోని సిరాజ్ నివాసంలో పేలుడు పదార్థాలు లభ్యం కావడంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అనంతరం జరిగిన దర్యాప్తులో భాగంగా హైదరాబాద్‌లో సమీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరినీ 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన సంగతి తెలిసిందే. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, విజయనగరానికి చెందిన సిరాజ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ కాగా, సికింద్రాబాద్ బోయిగూడ వాసి అయిన సమీర్ లిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ ఇద్దరు నిందితులు 'అల్-హింద్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్' అనే బృందాన్ని ఏర్పాటు చేసి, ఉగ్ర కార్యకలాపాలు సాగించేందుకు పథకం రచించినట్లు ఆరోపణలున్నాయి. ఈ సంస్థలో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్ నగరాలకు చెందిన 12 మంది సభ్యులున్నట్లు తెలుస్తోంది. నిందితులు ఆన్‌లైన్‌లో పేలుడు పదార్థాలు సేకరించి, విజయనగరం సమీపంలో ప్రయోగాత్మక పేలుళ్లు జరపాలని ప్రయత్నించినట్లు సమాచారం. ఒక మధ్యప్రాచ్య దేశానికి చెందిన ఇమ్రాన్ అనే హ్యాండ్లర్‌తో సోషల్ మీడియా ద్వారా వీరు సంప్రదింపులు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. సంస్థ కార్యకలాపాల కోసం సిరాజ్‌కు హ్యాండ్లర్ నుంచి రూ.40 లక్షలు అందినట్లు కూడా ఆరోపణలున్నాయి. మే 17న సిరాజ్ ఇంట్లో జరిపిన సోదాల్లో అమ్మోనియా, సల్ఫర్, అల్యూమినియం పౌడర్ వంటి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు సమీర్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై విజయనగరానికి తరలించారు.నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి స్వాధీనం చేసుకున్న చాట్ వివరాలలో ఆర్ఎస్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకోవడం, పేలుడు పరికరాల తయారీ గురించి చర్చలు జరిగినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. నిందితులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖూూూూ%), 1967 మరియు పేలుడు పదార్థాల చట్టం, 1908 కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేయగా, జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) కూడా విచారణ జరుపుతోంది.

# చంద్రబాబు ఢిల్లీ సడన్ టూర్ వ్యూహం అదేనా?



**అమరావతి/ చీఫ్ బ్యూరో మే 22 పల్లె వెలుగు** ఏపీ సీఎం చంద్రబాబు ఆల్ ఆఫ్ సడన్ ఢిల్లీకి వెళ్లడం వెనకున్న వ్యూహమేంటి? అనుకున్న షెడ్యూల్ కంటే ముందుగా హస్తినకు ఎందుకు వెళ్తున్నారు? ప్రధాని మోదీతో పాటు అమిత్ షాను కూడా కలుస్తుండడం దేనికి సంకేతం? ఏపీ సమస్యలతో పాటు లిక్కర్ స్కాంపై ఏమైనా ఢిల్లీ లెవల్లో డిస్కస్ జరిగే అవకాశం ఉందా? లిక్కర్ స్కాం విచారణ స్పీడప్ అందుకోవడంతో ఆ కేసు గురించి కేంద్ర పెద్దలతో చంద్రబాబు చర్చిస్తారా అంటూ రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి.?

ఏపీ సీఎం చంద్రబాబు ఆల్ ఆఫ్ సడెన్ గా ఢిల్లీ ఫ్లైట్ ఎక్కబోతున్నారు. 3రోజుల పాటు ఢిల్లీలోనే పర్యటించనున్నారు. వాస్తవానికి చంద్రబాబు ఈనెల 24న నీతి ఆయోగ్ గవర్నింగ్ బాడీ మీటింగ్ కి మాత్రమే హాజరు కావాల్సి ఉందంటున్నారు. అయితే అంతకంటే ముందే అంటే ఈనెల 22నే చంద్రబాబు ఢిల్లీ ఫ్లైట్ ఎక్కబోతున్నారు. గురువారం ఢిల్లీకి చేరుకున్న తర్వాత వరసబెట్టి కేంద్ర మంత్రులను కలవబోతున్నారట. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్ తో పాటు ఇతర ముఖ్య శాఖలను చూసే కేంద్ర మంత్రులను కూడా కలవబోతున్నారట. ఏపీకి సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన పథకాలు, నిధులపై కేంద్ర మంత్రులతో చర్చించబోతున్నారని కూటమివర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా..కొన్ని కీలకాంశాలపై చంద్రబాబు ఢిల్లీ పెద్దలతో చర్చలు జరపబోతున్నారంటూ విన్పిస్తున్న వార్తలు ఇప్పుడు ఏపీ రాజకీయవర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మూడు రోజుల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ కాబోతున్నారట. అయితే అమిత్ షాతో బాబు భేటీపై రకరకాలైన రాజకీయ స్పెక్యులేషన్స్ వినిపిస్తున్నాయి. ఏపీలో ప్రస్తుతం లిక్కర్ స్కాం కేసు ప్రకంపనలు రేపుతోంది. ఈ కేసు ఒకవైపు సిట్ దర్యాప్తును స్పీడప్ చేస్తుండగా%ొూ%మరోవైపు రంగంలోకి దిగిన ఈడీ లిక్కర్ స్కాంను జెట్ స్పీడ్ వేగంతో స్కాన్ చేస్తోంది. ఏపీ లిక్కర్ లిస్టు ఏ-39దాకా పాకింది. సెప్టెంబర్ నుంచి ఈ కేసు విచారణ వేగంగా జరుగుతోంది.

**ఒకవైపు సిట్.. మరోవైపు ఈడీ** ఇప్పటివరకు దాదాపుగా పెద్ద తలకాయలుగా ఉన్న అందరినీ అరెస్ట్ చేశారు. ఒక మిగిలింది ఎవరో అందరికీ తెలుసని రాజకీయ వర్గాల్లో టాక్ విన్పిస్తోంది. లిక్కర్ స్కాం కేసు విచారణలో జగన్ ప్రమేయంపైన ఇప్పటి వరకు లభించిన ఆధారాల గురించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. లిక్కర్ కేసులో ప్రభుత్వం వద్ద ఉన్న ఆధారాలన్నింటినీ అమిత్ షాకి వివరించి అక్కడి నుంచి కూడా యాక్సెప్టెన్స్ తెచ్చుకుంటారన్న గుసగుసలు ఏపీ రాజకీయాల్లో విన్పిస్తున్నాయి. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఒకవైపు సిట్ దర్యాప్తును వేగవంతం చేస్తుంటే మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగింది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం నుంచి కూడా అన్ని రకాల అనుమతులు తీసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. మొత్తానికి చూస్తే బాబు ఢిల్లీ టూర్ లో చాలా కీలక విషయాలే ఉండబోతున్నాయని అంతా అంటున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీతో నారా లోకేష్ ఇటీవలే భేటీ అయ్యారు. అది జరిగి రోజుల వ్యవధి కాకుండానే చంద్రబాబు 3రోజుల ఢిల్లీ టూర్ కి వెళు తున్నారంటే చాలా కీలకమైన విషయాలే ఉంటాయన్న చర్చ నడుస్తోంది. అటు కడపలో మహానాడు పనులు ఒక వైపు జరుగుతండగా..ఇంత సడెన్ గా బాబు ఢిల్లీకి మూడు రోజుల పాటు పర్యటనకు వెళ్ళడంపై రకరకాల రాజకీయ ఊహాగానాలు విన్పిస్తున్నాయి. ఢిల్లీ టూర్ అంటే కచ్చితంగా రాజకీయంగా చాలా విశేషమే దాగుందన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. ఢిల్లీ పెద్దలతో చంద్రబాబు అనేక అంశాలపై చర్చించి మరీ వస్తారని..ఆ మీదట వచ్చే వారం అంతా ఏపీ రాజకీయాల్లో సంచలనాలే నమోదు అవుతాయని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఏపీలో మేనెల అతి పెద్ద రాజకీయ ప్రకంపనలే సృష్టించబోతుందన్న చర్చ ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. చంద్రబాబు ఢిల్లీ టూర్ తర్వాత ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు జరగబోతున్నాయన్న చర్చ ఇప్పుడు హాట్ టాపిగ్గా మారుతోంది. గత ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో రానున్న రోజుల్లో అప్పటి ప్రభుత్వ పెద్దల టార్గెట్ గానే చర్యలు ఉండబోతున్నాయట. రానున్న రోజుల్లో మరిన్నీ కీలక అరెస్టులు ఉండొచ్చు అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మొత్తానికి చంద్రబాబు సడెన్ ఢిల్లీ టూర్..విపక్ష వైసీపీ నేతల్లో వణుకు పుట్టిస్తోందట. ఏ క్షణంలో ఎవరి అరెస్ట్ వార్త వినాల్సి వస్తుందో అన్న భయం వారిని వెంటాడుతోందట. ఎందుకంటే ఇప్పటికే చాలా మంది కీలక నేతలు అరెస్టై జైళ్లలో ఉన్నారు. వారికి కోర్టుల్లో సైతం చుక్కెదురవుతోంది. దీంతో అరెస్టైతే ఇక నో బెయిల్%ొూ%ఓన్లీ జైలే అన్న టాక్ విన్పిస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో చూడాల్సి ఉంది.

# కూటమి ప్రభుత్వ నిర్ణయం పట్ల ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల్లో హర్షం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర?యం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన కీలకమైన 1/2019 సర్క్యులర్‌ను పునరుద్ధరిస్తూ కూటమి సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ నిర?యంతో దాదాపు 48 వేల మంది ఆర్టీసీ సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది. గతంలో ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల విషయంలో ఈ సర్క్యులర్ మార్గదర్శకంగా ఉండేది. అయితే, దీనిని పక్కన పెట్టడంతో చిన్నచిన్న పొరపాట్లకు కూడా కఠినమైన శిక్షలు విధిస్తున్నారని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తూ వచ్చాయి. ముఖ్యంగా, 1/2019 సర్క్యులర్‌ను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) ఆధ్వర్యంలో ఉద్యోగులు ఇటీవల ఆందోళనలు కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టీసీ యాజమాన్యం ఎన్ఎంయూ నాయకులతో చర్చలు జరిపింది. ఈ సందరరేగా, ఉద్యోగులు చేసే చిన్న తప్పిదాలకు కూడా తీవ్రమైన శిక్షలు విధిస్తున్నారని, ఇది సరికాదని యూనియన్ నేతలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం, ఇకపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా 1/2019 సర్క్యులర్‌లోని నిబంధనలను పాటించాలని స్పష్టం చేస్తూ లిఖితపూర్వక ఉత్తర్వులు జారీ చేసింది. సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా ఈ సర్క్యులర్‌ను అనుసరించాలని ఆదేశాల్లో పేర్కొంది. తాజా పరిణామాలపై ఎన్ఎంయూ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తమ డిమాండ్‌ను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యాన్ని అభినందించారు. ఈ సర్క్యులర్ పునరుద్ధరణ ప్రాముఖ్యతను ఉద్యోగులకు వివరించేందుకు శుక్రవారం రాష్ట్రంలోని అన్ని బస్ డిపోల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించాలని ఎన్ఎంయూ నిర?యించింది.

# ఆయుర్వేద వైద్య సేవలను ప్రోత్సహిస్తాం

**– బోర్డు సీఈఓ చంద్రశేఖర్ ను అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడచీఫ్ బ్యూరో మే 22 : పల్లె వెలుగు** ఆయుర్వేద వైద్య విధానాన్ని అన్ని విధాలా ప్రోత్సహిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రాచీన వైద్య పద్ధతులను కొనసాగించేందుకు, ఔషధ మొక్కలతో అవసరమైన చికిత్స తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందరరేగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం ఏపీ ఔషధ సుగంధ మొక్కల బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఔషధ మొక్కల ప్రదర్శన నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఔషధ, సుగంధ మొక్కల ఉపయోగాలను ప్రజలకు వివరించాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. బోర్డు సీఈవో చంద్రశేఖర్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రదర్శనలోని వివిధ రకాల ఔషధ మొక్కలను పరిశీలించి వాటి ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల నుంచి మాత్రలు, టానిక్కు, పొడి వంటి వాటిని ఎలా రూపొందిస్తారని సీఈఓ చంద్రశేఖర్ వివరించారు. ఇప్పటివరకు 900 ఔషద మొక్కలకు జియో ట్యాగింగ్ చేశామని, మరో వెయ్యి మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాల్సి ఉందని సీఈవో వివరించారు. ఔషధ మొక్కల ప్రదర్శనను భారీగా ఏర్పాటు చేయడం పట్ల ఉపముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. బోర్డు రూపొందించిన ఔషధ మొక్కల పరిశోధన గ్రంథాలను ప్రత్యేకంగా పరిశీలించారు. పొలాలు ఇంటివద్ద ఖాళీ ప్రదేశాల్లో ఔషధ మొక్కలను పెంచుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ప్రకృతితో సామరస్యం పాటిస్తేనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందరరేగా ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, సంప్రదాయ వైద్య విధానాలను కాపాడేందుకు నిరంతరం కృషి సాగిస్తామన్నారు.

తులసి, అల్లం, వేపాకు, కలబంద, పసుపు, అశ్వగంధ, మిరియాలు, నానకర, జియావా, నల్ల మిరియాలు వంటివి ముఖ్యమైన వన్నారు. తరచూ సంక్రమించే వ్యాధులకు అవసరమయ్యే ఔషధ మొక్కల గురించి పరిశోధనలు సాగిస్తున్నామన్నారు. ప్రత్యేకించి మధుమేహం బారిన పడిన వారికి సంప్రదాయ వైద్య చికిత్స అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలోని పలు విశ్వవిద్యాలయాల పరిశోధనల నివేదికలను సేకరించామన్నారు. జాతీయస్థాయిలో కేంద్ర ఔషధ, సుగంధ మొక్కల బోర్డు రూపొందించిన నివేదికలను కూడా అధ్యయనం చేశామన్నారు. ఇటీవల ఢిల్లీ, లక్నో, హైదరాబాద్ నగరాల్లోని ఔషధ మొక్కల కేంద్రాలను, విద్యా సంస్థలను కూడా సందర్శించినట్లు చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీవ వైవిధ్య మండలి చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, ప్రభుత్వ సలహాదారు పి. మల్లికార్జునరావు, ఏపీ అటవీ అభివృద్ధి సంస్థ ఎండి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఖజూరియా తదితరులు స్టాల్ ను సందర్శించారు.

జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ అనారోగ్యాలకు, ఒత్తిడిని తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తులసి ఉపయోగపడుతుందన్నారు. జీర?శయాన్ని మెరుగుపరచడానికి, వాంతులు మరియు వికారం తగ్గడానికి, ఆస్టియో ఆర్థరైటిస్ నుండి



ఉపశమనం పొందడానికి అల్లం సహాయపడుతుందన్నారు. బాక్టీరియల్ ఇనొక్షన్లు, నొప్పులు మరియు చికెన్ పాక్స్ వంటి అనేక వ్యాధులను నయం చేయడానికి వేపాకు సహాయపడుతుందని చెప్పారు. చర్మం, రక్త శుద్ధీకరణకు కూడా వేపాకు సహాయపడుతుందన్నారు. కాలిన గాయాలను నయం చేయడానికి, జీర?, నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కలబంద సహాయపడుతుందని వివరించారు. ఇది చర్మం, జుట్టుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. పసుపు యాంటీ ఇన్ఫ్లామేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబియల్ లక్షణాలను కలిగి ఉందన్నారు. కీళ్ల నొప్పులు, జలుబు, ఇనొక్షన్లను తగ్గించడంలో పసుపు సహాయపడుతుందన్నారు. ఒత్తిడిని తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, శక్తిని పెంచడానికి అశ్వగంధ సహాయపడుతుందన్నారు. కండరాల నొప్పి, ఆందోళనను కూడా తగ్గించగలదని చెప్పారు. జీర?క్రియను మెరుగుపరచడానికి, ఉద్రిక్తత, తలనొప్పి, ఎళీళీతు తిమ్మిరి నుండి ఉపశమనం పొందడానికి మిరియాలు సహాయ పడుతున్నాయన్నారు. కీళ్ళ నొప్పులు, జలుబు, ఇనొక్షన్లను తగ్గించడానికి నానకూర సహాయపడుతుందని, జీర?శయాన్ని కూడా మెరుగుపరుస్తుందని తెలిపారు. గ్యాస్, కీళ్ళ నొప్పులకు జియావా సహాయపడుతుందని, కండరాల నొప్పి, ఆందోళనను తగ్గించగలదన్నారు. నల్ల మిరియాలుతో గ్యాస్ కీళ్ళ నొప్పులకు ఉపశమనం కలుగుతుందన్నారు. జీర?శయాన్ని కూడా మెరుగుపరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com